ఆదివారం

ప్రజాశక్తి

జనవరి 18, 2004

కామెంట్రీ కథ...

హ్యాపీ బర్త్‌డే

(18-1-2004నుండి 24-1-2004వరకు)

బి.మహిధర్
7సం॥,19. 1. 1997
రేబారాణి-సత్యనారాయణ
పైడిపర్రు-ప॥గో॥

పి. ఐక్యత
3సం॥,21. 1. 2001
ధనలక్ష్మి-సత్యనారాయణ
రాంకోఠి-హైదరాబాద్

పి. ప్రత్యూష్
2సం॥,21. 1. 2002
సరస్వతి-జమలయ్య
చిక్కడపల్లి-హైదరాబాద్

యోగితా
జనవరి-21
విజయ-పోలినాయుడు
విశాఖపట్నం

ఎన్. ప్రవళిక
4సం॥,22. 1. 2000
శోభారాణి-సిద్దు
దిల్‌సుఖ్‌నగర్-హైదరాబాద్

ఎన్. కుషలు
1సం॥, జనవరి-2003
శోభారాణి-సైదులు
పాత వి.టి. కాలనీ-నల్లగొండ

కె. లిఖిత
1సం॥,జనవరి-2003
ప్రసన్న-గోపాలకృష్ణ
మలికిపురం- ప॥గో॥

కె. సాయికిరణ్
1సం॥,జనవరి- 2003
పద్మా-వెంకటేష్
కార్వన్‌పేట-కర్నూలు

జి. రేవంత్‌కుమార్
3సం॥,జనవరి-2001
రత్నం-శ్రీరామమూర్తి
మర్రిపాలెము-విశాఖపట్నం



లీడర్స్ మెయిల్

టు
ది ఎడిటర్, ప్రజాశక్తి,
ఆదివారం అనుబంధం

ప్రస్తుత సమాజానికి అద్దం 'కోవర్ట్'

వెంకటసుబ్బారావు గారి కథ 'కోవర్ట్' నేటి వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టింది. ప్రభుత్వ నిర్వాకం వలన పల్లెలూ, పట్నాలూ ఎన్నటికీ కలుసుకోలేనంతగా దూరమయ్యాయి. పల్లె జీవితానికి పట్టణ జీవితానికి సామాజిక, ఆర్థికపరమైన సంబంధాల్లో పొంతన లేదు. నిరక్షరాస్యునికీ–అక్షరాస్యునికీ, నిరుద్యోగికీ–ఉద్యోగికీ ఉన్నంత తేడా పల్లెకూ పట్నానికీ వుంది. ఈనాటి రాజకీయ వ్యవస్థే ఇందుకు కారణమని రచయిత తెలపడం సరైనదే!

– జి.ఆర్.కుర్మే, ఆదిలాబాద్.

శిక్షణలో పాల్గొనాలనిపించింది

నవంబర్ 6-16 మధ్య జరిగిన ప్రజానాట్యమండలి శిక్షణా శిబిరాల గురించి చదువుతుంటే, మీరు ప్రచురించిన ఫొటోలు చూస్తూ ఉంటే నేను కూడా ఆ శిక్షణా తరగతులలో పాల్గొనాలని అనిపిస్తుంది. కాని ఆ అవకాశం నాకు లేదు. నాలాంటి నిరాశావాదులెందరికో ఇది ఒక ఆశాసౌధమై నిలుస్తుందని, నిలవాలని మనసారా కోరుకుంటున్నాను.

– చల్లా వెంకటేశ్వర్లు, నార్నెపాడు, గుంటూరు జిల్లా



చారిత్రక నగరం ఓరుగల్లు

4 జనవరి 2004 ఆదివారం ప్రజాశక్తి అనుబంధంలో టూరిస్ట్ గైడ్ శీర్షికన ప్రచురించిన చారిత్రక నగరం ఓరుగల్లు బాగుంది. ఎన్నో ఏళ్ళనాటి అద్భుతమైన చారిత్రక ప్రదేశంగా ఓరుగల్లు రూపుదిద్దుకోవడం నిజంగా మాకెంతో గర్వకారణంగా ఉంది. నాటి రాజుల కీర్తి ప్రతిష్ఠలకు నిలయంగా, చెక్కుచెదరని శిలా ప్రతిమగా నిలిచిపోవడం ఓరుగల్లు చరిత్రకే ఓ తీపి గుర్తు.

– మేడూరి సత్యనారాయణ, తిరువూరు, కృష్ణాజిల్లా

'కోవర్టు' కథ బాగుంది

జనవరి 4వ తేదీన ప్రజాశక్తి ఆదివారం అనుబంధంలో 'కోవర్ట్' కథ చాలా బాగుంది. నేడు పల్లెల్లో జరుగుతున్న కరువు, ఆకలి చావులను రచయిత కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. రైతుల బాధలు, ముసలోళ్ళ ఇబ్బందులు చాలా స్పష్టంగా పొందుపరిచారు. బహుశా ఆ 'కోవర్టు' కథ చదివి కన్నీళ్ళు రాల్చని వారు ఉండరు. ఇంత చక్కగా వాడుక భాషలో అందరికీ అర్థమయ్యే రీతిలో ఆకట్టుకునేలా రాసిన రచయిత వెంకట సుబ్బారావు గారికి అభినందనలు.

– షేక్ గౌస్‌పీర్ వలి, షేక్ నాసర్ వలి, గణేష్, పగడాల రాజు, ఇమ్మడిశెట్టి రాఘవేంద్ర, యక్కలి సుబ్రమణ్య, డా॥ షేక్ వలీ సాహెబ్, అడిపి కరుణాకర్, యర్రగొండపాలెం, ప్రకాశం జిల్లా

గమనిక

ఆదివారం అనుబంధంలో రుచి శీర్షిక మీరు చూసే ఉంటారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు వివిధ వంటకాలకు ప్రసిద్ధి. ఆసక్తి గల వారు ఆయా జిల్లాల్లో ప్రసిద్ధమైన వంటకం గురించి, దాని తయారీ విధానం గురించి రాసి పంపితే ప్రజాశక్తిలో ప్రచురిస్తాము. వంటకం ఫొటోతో పాటు రాసిన వారి ఫొటో కూడా పంపవలెను.

వంటలు పంపవలసిన చిరునామా:

రుచి, ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి, అశోక్‌నగర్, హైదరాబాద్ 20

ముందస్తు కాలం?!

ఏమిటో అన్నీ ముందస్తు మాటలే వినిపిస్తున్నాయి.... పండగపూట ఇంటికొచ్చిన ఫ్రండ్ గొణుక్కుంటున్నాడు..

విషయం అడిగా 'ఏముంది ఎక్కడ చూసినా ముందస్తు మాటలే' మళ్ళీ గొణిగాడు.

ఊరికి వెళతానన్నావుగా ఏమైంది? ప్రశ్నించాను. అదే చెప్పేది అన్నీ ముందస్తుగానే అయిపోతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు, ఇపుడు లోక్‌సభకు కూడా ముందస్తు ఎన్నికలు అంటున్నారు.. ఆఖరుకు వూరికి వెళదామంటే రైలు, బస్సు టిక్కెట్లు కూడా ముందస్తుగానే అయిపోయాయి.

అంతేమరి..

ఇది ముందస్తుకాలం. ఈ మధ్య ప్రతిదీ ముందస్తుగానే జరిగిపోతోంది..అన్నింటికీ తొందరే.

చంద్రబాబు గారు ముందస్తుగా అసెంబ్లీ ఎన్నికలు జరిపిస్తామన్నారు. ఇపుడేమో వాజ్‌పేయి గారు కూడా లోక్‌సభకు ముందస్తు ఎన్నికలకు పచ్చజెండా వూపారు. ఇందుకే కామోసు ముందస్తుగా మినీ బడ్జెట్ కూడా ప్రకటించారు.

'పేదోళ్ళ' కోసం సెల్‌ఫోన్లు, కంప్యూటర్ల ధరలు తగ్గించారు. ముందస్తు వరాలు కూడా ప్రకటించారు.

ఆఖరుకు పండక్కి వూరెళదామంటే బస్, రైలు టిక్కెట్లు కూడా ముందస్తుగానే అయిపోయాయి. ముందస్తుగా జరిగినా వెనకస్తుగా జరిగినా మనకు ఒరిగేదేం ఉండదు. అది గ్యారెంటీ...

ఈ ముందస్తు థియరీ కనిపెట్టిన వాడు చాలా గొప్పవాడయ్యుంటాడు.. ఎందుకంటే ముందస్తు అనేది ఆపద్ధర్మంగా పనికొస్తుంది.. ముందస్తుగా అసెంబ్లీ, లోక్‌సభ రద్దు చేసినా ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి ఆపద్ధర్మంగా తమ పదవులు నిర్వహించేస్తారు.. జనానికి వరాలిచ్చేస్తుంటారు..

ఎన్నికలు ముందస్తుగా వచ్చేస్తున్నాయి గాబట్టి పనులు ఉంటే ఇపుడే చక్కబెట్టుకోవాలని తెలివైనవాడు చకచకా ఆలోచించేస్తాడు..

ముందస్తుగా మూడొందల పోస్టులకు అర్జెంట్‌గా నోటిఫికేషన్ ఇచ్చేస్తే మూడు లక్షల మంది అమాయకులు నిజమే కాబోలనుకుని దరఖాస్తు చేసేసి రేపు రాబోయే ఆఫీసర్ ఉద్యోగం గురించి ముందస్తు కలలు కంటూ పుస్తకాలతో కుస్తీ పట్టేస్తుంటారు.

కొందరు మరీ తెలివైనవాళ్ళు ముందస్తుగా పేపర్లు లీక్ చేయించడం, పై స్థాయిలో ఉన్నవారి సాయంతో ముందస్తుగా పైరవీలు చేయడం మొదలెట్టేస్తారు...

పుష్కరాలొస్తున్నాయి.. అవి వెళ్ళాక ఏడాది వరకు పెళ్ళిళ్ళు చేయకూడదని పురోహితులంటారు.. అయితే ముందస్తుగా చేసేసుకోవచ్చని సలహాలిచ్చేస్తారు.. ఇక కుర్రాళ్ళకి పండగేగా మరి..

ఇలా చెప్పుకుంటూ పోతే ముందస్తు కథలు ఎన్నో...

ఏతావాతా తేలేదేమంటే ఆ ముందస్తు థియరీ వల్ల బాగుపడేది కొందరే..

అంతా బాగానే ఉంది..

ఐదేళ్ళు ఉండాల్సిన సభలను ముందస్తుగా రద్దుచేసి పారేస్తున్న ఈ ముందస్తు నాయకులు మరోసారి అధికారంలోకి రాకుండా ఉంటే బాగుంటుంది కదా?

ఏమంటారు?

ఈ సంచికలో . . .

కార్టూన్ కదంబం...	. . . 4
ఓరా!	. . . 5
కవర్ స్టోరీ	. . . 6
బాలల కథ	. . . 11
బాలనేస్తాలు	. . . 12
కథ	. . . 14
ఇంతిసంగతులు	. . . 18
కచేరి	. . . 19
పుస్తక పరిచయం	. . . 20
ఆరోగ్యం	. . . 23
న్యాయసలహాలు	. . . 24

ఇంకా...



నకిలీ ! నకిలీ!

జీవనశైలి ... 10

సరిహద్దులు దాటిన ప్రేమ

రియల్‌స్టోరీ... 16

భద్రాద్రిరాముడు కొలువుదీరిన ఖమ్మం జిల్లా

టూరిస్ట్ గైడ్ . . . 21

షాయెరీ బాఘ్‌మే లాల్‌గులాబ్ కైఫీ అజ్మీ

కళాసాహితి . . . 22

SPEAK ENGLISH FLUENTLY

తెలుగు తెలిస్తే చాలు...

మీరు ఇంట్లోనే ఉండి సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోండి!

5 లక్షలమందికి పైగా నేర్చుకున్న ఇంగ్లీష్ కోర్సు మరి మీరూ...

కొత్త సంవత్సర కానుక



స్టూడెంట్ అభిప్రాయం

నేను డిగ్రీ వరకూ చదివాను. అయినా ఇంగ్లీష్ ఫ్లూయెంట్‌గా మాట్లాడలేకపోయేవాడిని. నాకు ఒక మిత్రుని సలహా లభించి కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ తెప్పించి చదివాను. కేవలం ఒక్క నెలరోజుల్లోనే చక్కగా ఇంగ్లీష్ మాట్లాడగలుగుతున్నాను. — జె.వి.రావు, విజయవాడ.

ఈ కోర్స్‌తో 25 గిఫ్ట్ పుస్తకాలు ఉచితం!

1. హిందీ స్పీకింగ్ కోర్సు 2. తమిళ్ స్పీకింగ్ కోర్సు 3. కన్నడ స్పీకింగ్ కోర్సు 4. మలయాళం స్పీకింగ్ కోర్సు 5. బెంగాలీ స్పీకింగ్ కోర్సు 6. మరాఠీ స్పీకింగ్ కోర్సు 7. పంజాబీ స్పీకింగ్ కోర్సు 8. గుజరాతీ స్పీకింగ్ కోర్సు 9. అరబిక్ స్పీకింగ్ కోర్సు 10. ఉర్దూ స్పీకింగ్ కోర్సు 11. ఒరియా స్పీకింగ్ కోర్సు 12. సాన్‌స్క్రిట్ స్పీకింగ్ కోర్సు. (12 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఇంగ్లీష్ డిక్షనరీ 2. వర్డ్ పవర్ 3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్ 4. వెర్బ్స్ డిక్షనరీ 5. సినానిమ్ & యాంటోనిమ్స్ డిక్షనరీ. (5 ఇన్ 1 పాకెట్ సైజులో) 1. ఈజీ మనీ ఎర్నింగ్ కోర్సు. 2. సీక్రెట్ మ్యాజిక్ కోర్సు. 3. జెంట్స్ స్మార్ట్‌నెస్ కోర్సు. 4. బ్యూటీ ట్రీట్‌మెంట్ కోర్సు. 5. సక్సెస్‌ఫుల్ ఎగ్జామినేషన్ కోర్సు. 6. యోగా కోర్సు. 7. పా 'మిస్టరీ' కోర్సు. 8. కిచెన్ ట్రీట్‌మెంట్ కోర్సు. (8 ఇన్ 1 పాకెట్ సైజులో) *ఈ ఇంగ్లీష్ కోర్స్ తర్వాత మరో నాలుగు నెలల కోర్సు కూడా ఉంది. ఈ కోర్సులు నియమిత నామమాత్రపు ఫీజుతో పంపుతాము. మీరు కావాలనుకుంటే పొందవచ్చు. తప్పకుండా తీసుకోవాలన్న నిబంధన లేదు.

ఈ కూపన్ పంపండి.

K.V.R. B.Com.,B.L., (Director)

KVR INSTITUTE
Award Winner

2747

No.76, Habibullah Road, T.Nagar, Chennai - 17. Ph: 044-56107404.

నాకు కె.వి.ఆర్. ఒక నెల ఇంగ్లీష్‌కోర్స్, కొత్త సంవత్సర కానుక ఉచిత డైరీ మరియు 25 గిఫ్ట్‌పుస్తకాలు వి.పి.పి. లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.200/-లు పైకం చెల్లించి తీసుకుంటాను.

(మీ చిరునామా స్పష్టంగా అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో వ్రాయండి. లేనిచో కోర్స్‌ను పంపుటకు వీలుపడదు)

Name: ....

Address: ....

....

.... Pin Code: [| | | | |]

DIRECT COACHING CENTRES: ● CHENNAI: 56107404. ● NELLORE: 2342347.

కార్టూన్ కదంబం


అసెంబ్లీ
ఓటు
లోక్‌సభ


ఏప్రిల్ ఫస్టున రమ్మంటున్నాడు సార్, ఆలోగా చెప్తాడట!


ఎన్నికల కమిషన్
ముందస్తు ఎన్నికలు


బిజెపి కార్యవర్గ సమావేశం
లోక్‌సభ ఎన్నికలు
నారు

తేలియాడే ఏటిఎం



బ్యాంకింగ్ రంగంలో విప్లవాత్మకమార్పులు వచ్చి డబ్బు తీసుకోవడం ఎంతో సులభం అయిన విషయం అందరికీ అనుభవమే. అయినా మారుమూల, నదులు, సముద్ర ద్వీపాల్లో నివసించే గ్రామాలవారికి ఇప్పటికీ బ్యాంకులు అందుబాటులో లేవు. కేరళలో జలరవాణాను ఎక్కువగా ఉపయోగిస్తారు. అక్కడ ద్వీపాలు మాదిరి గ్రామాలూ ఎక్కువే. అందుకే భారతీయ స్టేట్‌బ్యాంక్ యాజమాన్యం ఆలోచించి తేలియాడే ఏటిఎంను నెలకొల్పి నూతన సంవత్సరం సందర్భంగా ప్రారంభించింది. నిత్యం పడవల్లో ప్రయాణించే వారి సౌకర్యార్థం దీన్ని ఏర్పాటుచేశామని ఎర్నాకుళం జిల్లా ఎస్‌బిఐ అధికారి చెబుతున్నారు. ఐసిఐసిఐ బ్యాంక్ వారు ముంబయి శివార్లలో సంచార ఏటిఎంను ప్రారంభించి బ్యాంకును ఇళ్ళవద్దకు తీసుకువెళ్ళారు. ఎస్‌బిఐ వారు దేశంలోనే వినూత్నంగా నీళ్ళలో తేలియాడే ఏటిఎంను పర్యాటకశాఖ వారి లాంచీలో ఏర్పాటుచేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని ఈ ఏటిఎం పనిచేస్తుంది. కొన్నిమార్గాలను నిర్ణయించుకుని నిర్దేశిత సమయం ప్రకారం నిత్యం అక్కడకు వెళుతుంది. ప్రస్తుతం దేశంలో ఇటువంటి సౌకర్యం ఎక్కడా లేదు. బ్యాంకులకు వెళ్ళడానికి కుదరని ద్వీపగ్రామాల వారికి ఇది ఎంతో సౌకర్యంగా ఉన్నదని ఎస్‌బిఐ వారు ఆనందిస్తున్నారు. కేరళలో 1900 కిలోమీటర్ల పొడవున జలమార్గాలున్నాయి. ఇది విజయవంతమైతే మరిన్ని తేలియాడే ఏటిఎంలను ఏర్పాటుచేస్తామని వారంటున్నారు. దీనివల్ల కేరళలో టూరిజం మరింతగా అభివృద్ధి చెంది ఆదాయం పెరుగుతుందని రాష్ట్రప్రభుత్వం కూడా సంబరపడుతోంది.

రివర్స్ డ్రైవింగ్



కారు నడపడం కూడా ఒక కళే. జీవితంలో ఎన్నడూ యాక్సిడెంట్ చేయకుండా కారు నడిపేవారు తక్కువగా ఉంటారు. పంజాబ్ రాష్ట్రంలోని భటిండా పట్టణంలో హర్‌ప్రీత్ సింగ్ అనే ఒక టాక్సీ డ్రైవర్ రివర్స్‌లో కారు నడుపుతూ రికార్డ్ సృష్టించాడు. ప్యాసింజర్లను ఎక్కించుకుని రెండేళ్లుగా అతను రివర్స్‌లోనే డ్రైవింగ్ చేస్తున్నాడట. మొదట్లో భయపడిన ప్రయాణీకులు తర్వాత అతని నైపుణ్యం చూసి పోటీపడి ట్యాక్సీ ఎక్కుతున్నారట! హర్‌ప్రీత్ భార్య కూడా రివర్స్‌లో కారు నడపడంలో దిట్టట. ఎంత రద్దీ ట్రాఫిక్‌లో అయినా వారు సునాయాసంగా గంటకు 40 కిలోమీటర్ల వేగంతో రివర్స్‌లో కారు నడిపేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. పాకిస్తాన్-భారత్‌ల నడుమ శాంతి, స్నేహవారధిని నిర్మించడానికి గాను సందేశం తీసుకువెళ్ళేందుకు రివర్స్ డ్రైవింగ్‌తో తనను సరిహద్దు దాటనివ్వాలని అతను ప్రభుత్వాన్ని కోరుతున్నాడు.

పోలీసులకు 'హృదయం'

దేశరాజధాని ఢిల్లీలో కొత్తగా తీసుకునే పోలీసులకు మానవత్వం గురించి నేర్పాలని నిర్ణయించుకున్నారట! అందుకే శిక్షణలో భాగంగా హెచ్‌ఐవి రోగులతో కలిసి డ్యాన్సులు, డ్రామాలు చూడటం, ఫుట్‌బాల్ ఆడటం వంటివి చేర్చారట. ఇటువంటి చర్యల వల్ల పోలీసుల హృదయం సున్నితంగా ఉండి, మానవత్వంతో వ్యవహరిస్తారని అధికారుల ఆలోచన. ఢిల్లీ జాయింట్ పోలీస్‌కమిషనర్ యుఎన్‌బి రావు ఆలోచనల నుండి ఈ తరహా శిక్షణ ప్రారంభమైంది. నిస్సహాయులకు సహాయం చేయడం అవసరం అని పోలీసులకు తెలియచెప్పడం కోసమే ఈ ప్రయత్నమంతా అని ఆయన అంటున్నారు. పోలీసు ఉద్యోగం కఠినంగా ఉంటుంది గనుకే వారిని సున్నిత మనస్కులుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నారట?! కొత్త సిలబస్‌లో భాగంగా పోలీసులకు నేరస్థులతో ఇంటరాక్షన్ కూడా ఏర్పాటు చేస్తున్నారట. నేరస్థులతో ఇంటరాక్షన్ సందర్భంగా వారి నేరకళను నేర్చుకోకుండా ఉంటారని ఆశిద్దాం!?

చెమటలు కక్కుకుంటూ ఆఫీసులోకి అడుగుపెట్టిన మేనేజర్ మహేందర్‌కు సీట్లన్నీ బోసిపోయి కనిపించాయి. దీంతో 'ఆఫీసులో స్టాఫ్ తక్కువగా ఉందేంటీ సురేష్?' అని ప్రశ్నించాడు.

'ఈరోజు భారత్-ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్ రిలే ఉంది కదా సార్? ఆ మ్యాచ్ చూసేందుకు కొంతమంది సెలవు పెట్టగా, మిగిలిన వారు దుమ్మా కొట్టారు.' అని సురేష్ సమాధానం ఇచ్చాడు.

'భారత్-పాకిస్తాన్ వన్డేనా? అయితే నేనూ త్వరగా వెళ్లాలి.' అని మహేందర్ ఎంత వేగంగా వచ్చాడో అంతే వేగంగా వెళ్లిపోయాడు.

ఈ వ్యాఖ్యలు క్రికెట్ మ్యాచ్ జరిగే రోజుల్లో అన్ని ప్రభుత్వాఫీసుల్లోనూ వినిపిస్తూ ఉంటాయి. క్రికెట్ పట్ల ప్రజలకు వల్లమాలిన అభిమానం. ముఖ్యమైన మ్యాచ్‌లు జరిగే సమయాల్లో ప్రజలంతా టెలివిజన్, రేడియోలకు అతుక్కుపోతారు. దీంతో రోడ్లన్నీ కర్ఫ్యూలాగా నిర్మానుష్యంగా ఉన్న సందర్భాలు కూడా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలో గత సంవత్సరం జరిగిన ప్రపంచ కప్ సందర్భంగా పలు నగరాల్లోని రోడ్ల కూడళ్లలో పెద్ద స్క్రీన్‌లను పెట్టి మ్యాచ్‌లను తిలకించారు. క్రీడల పట్ల ప్రజలకు ఇంత ఆసక్తి పెరగడానికి ముఖ్య కారణం కామెంటరీ. ఆటగాళ్లు ఏ దేశంలో ఆడినా మనం ఇంట్లో ఉండి మ్యాచ్‌లను రేడియోలో వినవచ్చు, టెలివిజన్‌లో తిలకించవచ్చు. స్టేడియంలో కూర్చొని తిలకించే ప్రేక్షకుల కంటే ఇంట్లో టెలివిజన్‌ల ద్వారా చూసేవారే మ్యాచ్‌ను ఎక్కువగా ఆస్వాదిస్తున్నారు. మ్యాచ్ ముఖ్య ఘట్టాలను టెలివిజన్‌లో రిప్లే ద్వారా పదేపదే చూపించడమే ఇందుకు కారణం. క్రికెట్‌తో పాటు హాకీ, ఫుట్‌బాల్, టెన్నిస్ మ్యాచ్‌లను కూడా టెలివిజన్, రేడియోల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. అయితే ఆదరణ ఎక్కువగా క్రికెట్‌కే ఉంది.

మందిరా బేడి

రవిశాస్త్రి

సునీల్ గవాస్కర్


హర్షాభోగ్లే

✽ ఎం.డి.హాసన్ షరీఫ్

కామెంట్రీ కథ

క్రికెట్‌లో సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి, నవజ్యోత్ సింగ్ సిద్ధూ, మణీందర్ సింగ్, శ్రీకాంత్, ఇయాన్ ఛాపెల్, వసీం అక్రం తదితర ప్రముఖ మాజీ క్రికెటర్లు కూడా రిటైర్ అయిన తర్వాత కామెంటేటర్లుగా కొత్త అవతారం ఎత్తారు. కామెంటేటర్లకు ఆదాయంతో పాటు ప్రజల్లో మంచి గుర్తింపు లభించడం కూడా ఇందుకు కారణం. ప్రపంచకప్ సందర్భంగా ఒక టెలివిజన్ ఛానెల్ ప్రముఖ టెలివిజన్ తార మందిరా బేడీని కామెంటరీ బాక్స్‌లో కూర్చోబెట్టి 'స్టార్' ఇమేజ్‌ను ఇచ్చింది. క్రీడల ప్రత్యక్ష ప్రసారం ఎలా జరుగుతుందంటే...

క్రీడల ప్రసార హక్కుల కోసం ప్రసార భారతితో పాటు ఇతర ఛానెళ్లు కూడా పోటీపడతాయి. లాభదాయకమైన క్రికెట్ ప్రసార హక్కుల కోసం పోటీ తీవ్రంగా ఉంటుంది. క్రికెట్ ప్రసారాన్ని తిలకించే ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండడంతో వాణిజ్య సంస్థలు కూడా పోటీపడతాయి. ఏ ఛానెల్‌కు హక్కులను కేటాయించాలో ఓపెన్ టెండర్ ద్వారా నిర్ణయిస్తారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన ప్రసార భారతికి కొన్ని రాయితీలు ఉంటాయి. టెలివిజన్, రేడియోల్లో ప్రత్యక్ష ప్రసారం మధ్యలో వచ్చే వాణిజ్య ప్రకటనలను ఆయా సంస్థలే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. క్రికెట్ ప్రసారం సమయంలో ప్రకటనల కోసం కంపెనీలు అమితాసక్తి ప్రదర్శిస్తాయి. దీంతో ఛానెళ్లకు ప్రసార ఖర్చులు పోను లాభం కూడా వస్తుంది. కానీ ఇతర క్రీడల ప్రసార సమయంలో ప్రకటనలు ఇచ్చేందుకు కంపెనీలు పెద్దగా ఆసక్తి చూపవు. దీంతో ఛానెళ్లు అప్పుడప్పుడు నష్టాన్ని కూడా భరించాల్సి వస్తుంది. కొన్ని క్రీడల ప్రసారానికి అయ్యే ఖర్చులో ప్రభుత్వం రాయితీ కల్పిస్తుంది. ఆఫ్రో ఆసియన్ గేమ్స్ ప్రత్యక్ష ప్రసారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దూరదర్శన్, రేడియోలకు భారీ రాయితీ కల్పించింది. టెండర్లను ప్రసార భారతి ఢిల్లీ కేంద్రం పేరుమీద పొందుతుంది. ఏ ప్రాంతంలో మ్యాచ్ జరుగుతుందో దానికి సమీపంలోని ప్రాంతీయ రేడియో, టెలివిజన్ కేంద్రాలకు ఢిల్లీ కేంద్రం నుండి సమాచారం అందుతుంది. ప్రాంతీయ కేంద్ర స్పోర్ట్స్ ప్రొడ్యూసర్ ఆ లేఖను స్థానిక క్రీడా అసోసియేషన్‌కు అందజేస్తారు. దీంతో మ్యాచ్ జరిగే స్టేడియంలో సెట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు స్థలాన్ని, వసతిని సమకూరుస్తారు.

టెలివిజన్ కామెంట్రీ

టెలివిజన్‌లో క్రీడలను ప్రసారం చేసేందుకు సాధారణంగా 16 కెమెరాలను ఉపయోగిస్తారు. ఆ కెమెరాలను వివిధ కోణాల్లో మైదానం చుట్టూ అమరుస్తారు. కెమెరాలన్నీ తమ చిత్రాలను స్క్రీన్‌పైకి తెస్తాయి. అందులో ఉత్తమ మూడు చిత్రాలను ప్రొడ్యూసర్ పరిశీలిస్తారు. ఆ మూడింటిలో ఉత్తమ చిత్రాన్ని ప్రేక్షకులు తిలకించేందుకు ఢిల్లీ కేంద్రానికి

పంపిస్తారు. భారత్‌లో ప్రస్తుతం టెలివిజన్ ప్రసారాలను ఎనలాగ్ టెక్నాలజీతో చేస్తున్నారు. ఈ టెక్నాలజీ పురాతనమైనది. ఇతర దేశాలు ముఖ్యంగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాల్లో ఆధునికమైన నోలాగీ డిజిటల్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ఈ టెక్నాలజీ ద్వారా టెలివిజన్‌లో మ్యాచ్‌ను అన్ని కోణాల నుండి ప్రసారం చేసి ప్రేక్షకులకు కనువిందు చేసే అవకాశం ఉంటుంది. బ్యాట్స్‌మన్ కొట్టిన బంతి వెళ్తున్న తీరును, బ్యాట్స్‌మెన్ పరుగులు చేస్తున్న తీరును స్క్రీన్‌పై ఏక కాలంలో ప్రేక్షకులకు చూపించే అవకాశం నోలాగీ డిజిటల్ టెక్నాలజీ ద్వారా మాత్రమే ఉంది. భారత్‌లో ఈ కొత్త టెక్నాలజీని ఉపయోగించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. ప్రజలు లేదా కేబుల్ ఆపరేటర్లు తమ యాంటీనాలకు ప్రత్యేక బాక్స్‌లను అమర్చుకున్నప్పుడే ప్రేక్షకులు కొత్త టెక్నాలజీని పొంద గలుగుతారు. ఈ ప్రక్రియ సజావుగా జరగడానికి మొత్తం 50 మంది సిబ్బంది అవసరం అవుతారు. 16 మంది కెమెరామెన్, ఇద్దరు కామెంటేటర్లు, ఒక్కొక్కరు చొప్పున స్కోరర్, స్టాటిస్టిషియన్, ప్రొడ్యూసర్, మానిటరింగ్ పర్సన్, వివిధ రంగాలకు చెందిన టెక్నీషియన్లు, హెల్పర్లు ఈ పనిలో నిమగ్నమైనప్పుడే మనం ఎటువంటి అవాంతరం లేకుండా మ్యాచ్‌ను తిలకించగలం.

రేడియో కామెంట్రీ

మ్యాచ్ జరిగే స్టేడియంలో ఆల్ ఇండియా రేడియోకు చెందిన ప్రాంతీయ కేంద్రం వారు ఒక సెట్‌ను ఏర్పాటు చేస్తారు. ఆ సెట్‌లో మొత్తం 15 మంది సిబ్బంది ఉంటారు. అందులో ఇద్దరు కామెంటేటర్లు (హిందీ, ఇంగ్లీషు), ఒక స్కోరర్, ఒక గణాంక నిపుణుడు (స్టాటిస్టిషియన్), ఎగ్జిక్యూటివ్ ఇన్‌ఛార్జ్ లేదా స్పోర్ట్స్ ప్రొడ్యూసర్, ఆయన సహాయకుడు, ప్రొడ్యూసర్, స్టేషన్



ఇన్‌ఛార్జ్, అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నీషియన్లు, హెల్పర్లు ఉంటారు.

ఒక డిబి, ఆడియో వీడియో మిక్సర్, వివిధ స్థాయిల్లోని నాలుగు మైక్‌లు స్టేడియానికి తీసుకెళ్తారు. అక్కడి కామెంట్రీని రేడియో కేంద్రానికి పంపించేందుకు ఒక టెలిఫోన్ లైన్‌ను, హాట్‌లైన్‌ను కేటాయిస్తారు. స్థానిక కేంద్రం నుండి ఢిల్లీ కేంద్రానికి పంపించేందుకు ఐఎస్‌డిఎన్ హాట్‌లైన్‌ను ఎంగేజ్ చేస్తారు. మ్యాచ్ విశ్రాంతి సమయంలో మాజీ ఆటగాళ్లతో, ఆ క్రీడకు సంబంధించిన ప్రముఖులతో ఇంటర్వ్యూలను కామెంటేటర్లు నిర్వహిస్తారు.

ప్రజల్లో క్రికెట్ విశేష ఆదరణ పొందడంలో రేడియో కృషి ఎనలేనిది. టెలివిజన్ సెట్లు ప్రజలకు అందుబాటులోకి రాని కాలంలో ఎప్పటికప్పుడు క్రికెట్ స్కోర్‌ను తెలుసుకోవడానికి ప్రజలు రేడియోలపైనే ఆధారపడేవారు. అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న సమయంలో రైళ్లలో, బస్సుల్లో, రోడ్లపై, హోటళ్లలో, ఇళ్లలో ఒకటేమిటి ప్రతి చోటా ప్రజలు తమ వెంట ట్రాన్సిస్టర్‌ను ఉంచుకునేవారు. అయితే టెలివిజన్ వచ్చిన తర్వాత అభిమానులు క్రికెట్‌ను వినడంతో పాటు వీక్షించే అవకాశాన్ని పొందారు. దీంతో రేడియో పట్ల క్రమంగా ఆసక్తి తగ్గి టెలివిజన్‌కు ఆదరణ పెరిగింది. దాన్ని సాకుగా తీసుకొని ప్రాంతీయ క్రికెట్ అసోసియేషన్లు రేడియో ప్రసారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్

శ్రీనివాస్ అయ్యంగార్ (ఇంగ్లిష్ కామెంటేటర్), హర్షాభోగ్లే, చౌహాన్, జగదీష్ ధవన్ (హిందీ కామెంటేటర్లు), ఈశ్వర్ పిళ్లే (స్టాటిస్టియన్) (ఎడమ నుండి కుడికి)

గోపాల కృష్ణ మరార్

ఆలిండియా రేడియో చీఫ్ ప్రొడ్యూసర్ (క్రీడా విభాగం)గా, దూరదర్శన్ డైరెక్టర్‌గా పనిచేసిన గోపాల కృష్ణ మరార్ ఎంతోమంది క్రికెట్ కామెంటేటర్‌లను ప్రోత్సహించారు. 'మరార్' 31 డిసెంబర్ 1936లో జన్మించారు. నిజాం కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు. మరార్‌తో ప్రజాశక్తి ప్రతినిధి మాధవీ పిళ్లే చేసిన ఇంటర్వ్యూ వివరాలు...

క్రికెట్ పట్ల మీకు అంత మక్కువ ఎందుకు ?

నిజాం కళాశాలలో చదివేటప్పుడు కాలేజీలో మాజీ టెస్ట్ క్రికెటర్లు ఎంఎల్ జయసింహ, అబ్బాస్ అలీ బేగ్‌లతో నేను క్రికెట్ ఆడేవాడిని. నేను 1963లో ఉద్యోగరీత్యా ఆలిండియా రేడియోలో చేరాను. 1964లో తొలిసారిగా కామెంటరీ చేశాను.

స్పోర్ట్స్ ప్రొడ్యూసర్‌గా మీరు ఎంతమందిని ప్రోత్సహించారు? కామెంటేటర్లతో మీ అనుభవమేంటి?

ఎందరో కొత్తవాళ్లను కామెంటేటర్లుగా పరిచయం చేశాను. ఇందులో రెండు ప్యానెళ్లు వుంటాయి. రాష్ట్రస్థాయి ప్యానెల్లో నారాయణ స్వామి (ఐపిఎస్), కెయస్ అయ్యంగార్, కెప్టెన్ నర్‌గాంకర్, కెప్టెన్ ఆనంద్, శ్యామ్ కర్వాండే, డాక్టర్ శ్రీనివాస్, పంకజ్ నారాయణ్, తైమాన్ స్వామి ఉండేవారు. వీరేకాక హర్షాభోగ్లేను విద్యార్థి దశలోనే తొలి సారి పరిచయం చేసి, అంతర్జాతీయ స్థాయికి సిఫారసు చేసింది నేనే. విజయనగరం మహారాజా విజయ్ కుమార్ (విజ్జీ) కూడా ఆ రోజుల్లో కామెంట్రీ చేసేవారు.

క్రీడా విభాగంలో ప్రొడ్యూసర్‌గా మీ తొలి మ్యాచ్ ఏది ?

ప్రొడ్యూసర్‌గా నా తొలి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ భారత్–న్యూజిలాండ్‌ల మధ్య హైదరాబాద్‌లోని ఫతేమైదాన్ స్టేడియం (ప్రస్తుత లాల్ బహదూర్ స్టేడియం)లో జరిగింది. ఈ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా మహారాజా విజ్జీ, డిక్కీ రత్నాగర్, చక్రపాణి, దేవరాజ్ పురి వ్యవహరించారు. విజ్జీ పదేపదే వాడే పదాలు 'పురి పురి' 'విత్ ఎ బాల్' 'జానీ వోన్‌టోహిట్ టుడే'. జయసింహను 'జసింహ', వెస్టిండీస్ ప్రఖ్యాత బ్యాట్స్‌మన్ రోహన్ కన్హాయ్‌ను 'కన్నయ్య'గా పిలిచేవారు. మహారాజా విజయ్ కుమార్ మహారాజే సుమా! లాలా అమర్‌నాథ్, టోనీ కోజియర్, రవిశాస్త్రి, గ్యారీ సోబర్స్, సునీల్ గవాస్కర్, జహేస్రీ, యంఎల్ జయసింహ, అబ్బాస్ అలీ బేగ్ తదితర ప్రముఖ మాజీ క్రికెటర్లను దూరదర్శన్‌లో ఎక్స్‌పర్ట్ కామెంటేటర్లుగా పరిచయం చేశాను.

మీరు మర్చిపోలేని సంఘటన ఏదైనా ఉందా?

ఒక క్రికెట్ మ్యాచ్‌కు కామెంటేటర్‌గా మహారాజా విజయ్ కుమార్ 'విజ్జీ', డిక్కీ రత్నాగర్ వ్యవహరించారు. ఏ మ్యాచ్‌కైనా ప్రారంభాన్ని, ముగింపును విజ్జీ చేయాల్సిందే. ఆయన కామెంట్రీలో తప్పులు దొర్లినా తోటి కామెంటేటర్ జోక్యం చేసుకోకూడదు. ఒకసారి అనుకోకుండా 'హుక్'కు బదులుగా 'పుల్' అని విజ్జీ అనగానే పక్కనే వున్న రత్నాగర్ సరిచేయడానికి ప్రయత్నించగా ఆయన వైపు విజ్జీ ఆగ్రహంతో చూశారు. లంచ్ సమయంలో నన్ను పిలిచి 'యంగ్‌మన్, టెల్ హిమ్, కామెంట్రీ ఈజ్ బ్రెడ్ అండ్ బట్టర్ ఫర్ హిమ్, ఐ విల్ స్పీక్ విత్ మిసెస్ ఇందిరా గాంధీ (అప్పటి సమాచార ప్రసార శాఖ మంత్రి). హి విల్ బి త్రోన్ అవే' అని అన్నారు. దీంతో నేను రత్నాగర్‌ను పిలిచి ఇతరులు కామెంట్రీ చెప్తూంటే కల్పించుకోవద్దని సూచించాను. మరుసటి రోజు కామెంట్రీ గదిలోకి విజ్జీ వస్తూంటే రత్నాగర్ తలుపు తెరిచి స్వాగతం పలికి, కుర్చీ సరిచేశాడు. దీంతో తృప్తి చెందిన విజ్జీ వెంటనే నాతో 'నీవు రత్నాగర్‌తో మాట్లాడావా? అతని ప్రవర్తనలో చాలామార్పు వచ్చింది' అని చెప్పారు. ఇలాంటి సంఘటనలు చాలావున్నాయి...



కామెంట్రీ బాక్స్‌లో స్కోరర్‌లు, స్టాటిస్టియన్లు, కామెంటేటర్లు

మందిరా బేడి

ఇటీవల వరకు క్రికెట్ అభిమానులే కామెంట్రీ చూసేవారు. కానీ దక్షిణాఫ్రికాలో జరిగిన ప్రపంచకప్ సందర్భంగా ఇఎస్‌పిఎన్ ఛానెల్ మందిరా బేడిని రంగంలోకి దింపి 'స్టార్' ఇమేజితో చేసిన కొత్త ప్రయోగం ఫలితంగా క్రికెట్ అంటే ఏమిటో తెలియని వారు కూడా మ్యాచ్ తిలకించడానికి ఆసక్తి కనబర్చారు. బుల్లితెర హీరోయిన్, మోడల్ మందిరా క్రికెట్ ఉద్ధండులతో జరిపిన చర్చలు, సమీక్షలు విశేష ప్రజాదరణ పొందాయి. ఈ ఆసక్తికర చర్చలను తిలకించడానికి ప్రజలు టెలివిజన్ సెట్ల ముందు పెద్ద ఎత్తున గుమిగూడారు. దీంతో అప్పటివరకు క్రికెట్ అంటే అంతగా ఆసక్తి కనబర్చని మహిళలు కూడా మ్యాచ్ తిలకించడానికి ఆసక్తి కనబర్చారు.

స్పోర్ట్స్ ప్రొడ్యూసర్ రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే టెలివిజన్ సెట్లు నిర్ణీత ప్రదేశాల్లో ఉండడం వల్ల మ్యాచ్‌ను తిలకించాల నుకునే వారు వాటి దగ్గరకు వెళ్లాల్సిందే. ఇప్పటికీ ప్రయాణీకులు ట్రాన్సిస్టర్లను వెంట తీసుకెళ్లి తమ పనులకు ఆటంకం లేకుండా మ్యాచ్‌ను వినగలిగే అవకాశం ఉంది. దీనివల్లే రేడియోకు ఆదరణ తగ్గలేదని రామారావు అంటున్నారు.

ప్యానెళ్ల విభజన

ఆల్ ఇండియా రేడియో, టీవీలలో కామెంట్రీ చెప్పేవారి సంఖ్య ఎక్కువ అవడంతో దేశంలో క్రికెట్ మ్యాచ్ జరుగుతుందంటే కామెంటేటర్లు తమ అవకాశాల గురించి పైరవీలు చేసుకొనేవారు. తమ పలుకుబడిని ఉపయోగించి తొలి టెస్ట్‌లో రేడియోలో కామెంట్రీ చెప్పిన వ్యక్తి, రెండవ టెస్ట్‌లో టీవీలో కామెంట్రీ చేసేవారు. దీనివల్ల దొరికిన వారికే అవకాశాలు మళ్లీమళ్లీ లభించేవి, లేనివారికి అసలే ఉండేవి కాదు. కామెంటేటర్‌తో పాటు స్కోరర్ల, స్టాటిస్టిషియన్ల పరిస్థితీ అదేవిధంగా ఉండేది. ఈ సమస్యను నివారించేందుకు 1992లో డైరెక్టర్ జనరల్ స్థాయిలో సమాలోచనలు జరిపి రేడియో, టీవీలకు వేర్వేరు ప్యానెళ్లను ఏర్పాటు చేశారు. రేడియోలో కామెంట్రీ చేసిన వారు టీవీలో చేయడానికి వీల్లేదు. అలానే టీవీలో చేసిన వారు రేడియోలో కామెంట్రీ చేయడానికి వీలులేదని ఒక సర్క్యులర్ తెచ్చారు. రేడియో ప్యానెల్లో కామెంటేటర్లు హర్షాభోగ్లే, డాక్టర్ శ్రీనివాస్ అయ్యంగార్, స్కోరర్ హేమంత్ కుమార్, స్టాటిస్టిషియన్ ఈశ్వర్ పిళ్లే వున్నారు. రేడియోలో నేషనల్ ప్యానెల్, రీజనల్ ప్యానెల్, లోకల్ ప్యానెల్ అని మూడు విభాగాలున్నాయి. నేషనల్ ప్యానెల్ వారు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌ల నుండి లోకల్ మ్యాచ్‌ల వరకు ఏ మ్యాచ్‌కైనా పని చేయవచ్చు. అలాగే రీజనల్ ప్యానెల్ వారు లోకల్ మ్యాచ్‌లకు కూడా చేయవచ్చు. రీజనల్, లోకల్ ప్యానెల్ వారికి అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో అవకాశం ఇవ్వరు. కామెంటేటర్లపై, స్కోరర్లపై, స్టాటిస్టిషియన్‌లపై మానిటరింగ్ ఉంటుంది. ఏ ఒక్కరు కూడా ఏదైనా మ్యాచ్‌లో తమ స్థాయికి తగినట్లు రాణించకపోతే వారి స్థాయిని తగ్గిస్తారు. కామెంటేటర్ కామెంట్రీ చేస్తున్నప్పుడు అతని స్వరాన్ని రహస్యంగా 15 నిమిషాల పాటు రికార్డు చేసి ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్‌కు పంపిస్తారు. అక్కడ దీన్ని పరిశీలించిన తర్వాత ఆ కామెంటేటర్ పనితీరు బాగావుంటే జాతీయ ప్యానెల్‌లోనే కొనసాగవచ్చు లేదా రీజనల్ ప్యానెల్ స్థాయికి మార్చబడుతుంది. అలాగే స్కోరర్, స్టాటిస్టిషియన్‌ల పురోగతి రిపోర్ట్‌ను కామెంటేటర్లు రాసి స్పోర్ట్ ప్రొడ్యూసర్‌కు ఇస్తారు. ఆ రిపోర్ట్‌ను ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి పరిశీలిస్తారు. సంతృప్తికరంగా ఉంటే ప్యానెల్లో కొనసాగిస్తారు. లేదా రీజనల్ స్థాయికి తగ్గిస్తారు.

తొలి క్రికెట్ కామెంట్రీ

భారతదేశంలో తొలి క్రికెట్ కామెంట్రీ 1, జనవరి 1936లో జరిగింది. పాటియాలా మహారాజాకు చెందిన ఆలిండియా ఎలెవెన్- ఆస్ట్రేలియా ఎలెవెన్‌ల మధ్య జరిగిన మ్యాచ్‌ను ఆలిండియా రేడియో బొంబాయి నుండి ప్రత్యక్ష ప్రసారం చేశారు. మధ్యాహ్నం 12:46 గం.ల నుండి ఒంటిగంట వరకు అంటే 14 నిమిషాల పాటు ఏకబిగిన సాగిన ప్రసారానికి బ్రిట్టి మేయర్ కామెంట్రీ చేశారు. అప్పటి ఆలిండియా రేడియో డైరెక్టర్ జనరల్ లైనల్ ఫిల్డన్ స్వయంగా ట్రాన్స్‌మీటర్ చీఫ్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరించడం విశేషం.

తొలి తండ్రి-కూతుళ్ళ కామెంట్రీ రికార్డు

క్రికెట్ కామెంట్రీ చేయడమే ఒక గొప్ప విద్య. కామెంట్రీలో చూపే ప్రతిభతో ఆయా క్రీడల పట్ల ఎంతో మంది అభిమానులను ఆకట్టుకోవడం మనం చూస్తున్నాం. కామెంట్రీకి కావల్సిన అర్హతలు - ఆటల గురించి క్షుణ్ణంగా తెలిసి ఉండడం, మంచి కంఠస్వరం, వినూత్న రీతిలో చెప్పి అభిమానులను సంపాదించుకో గలగడం. ఈ విధంగా అభిమానులను ఆకట్టుకున్న తండ్రీకూతుళ్లు మురుగేశ్, మీనాక్షి అనంతరాయ్. ఈ తండ్రీ కూతుళ్లు కలిసి ఒకే మ్యాచ్‌కు కామెంటేటర్లుగా వ్యవహరించడం ఒక రికార్డు.

హర్షాభోగ్లే

క్రికెట్ మ్యాచ్ జరుగుతుందంటే గతంలో రేడియో వినని వారు లేరు. ఆఫీస్‌లో, రోడ్డుపై హోటళ్లలో, బస్సులో చెవి దగ్గర రేడియో పెట్టుకొని కామెంట్రీ వింటూ వుండే అభిమానులకు 'స్కోర్ ఎంత' అని అడిగి మరీ వివరాలు తెలుసుకొనే అభిమానులు ఉండేవారు. ఆ రోజుల్లో 17 ఏళ్ల ఒక యువకుడి గొంతు తొలిసారిగా మొయినుద్దౌలా గోల్డ్‌కప్ మ్యాచ్‌లో క్రికెట్ కామెంటేటర్‌గా ప్రవేశపెట్టబడింది. ఆ యువకుడి పేరు హర్షాభోగ్లే. అతని తండ్రి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా పని చేసేవాడు. అప్పట్లో హర్షాభోగ్లే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్ చదివేవారు. స్వతహాగా క్రికెటర్ కాబట్టి, ఆటపట్ల మక్కువతో కామెంటేటర్‌గా ప్రయత్నించాడు. ఆలిండియా రేడియోలో స్పోర్ట్స్ ప్రొడ్యూసర్‌గా ఉన్న మరార్ అతనికి తొలి అవకాశం కల్పించారు. మరార్ ప్రోత్సాహంతో హర్షాభోగ్లే 19 సంవత్సరాల వయస్సులో తొలిసారిగా హైదరాబాద్-కేరళ రంజీమ్యాచ్‌కు కామెంటేటర్‌గా వ్యవహరించాడు. అప్పటి నుండి హర్షాభోగ్లే వెనక్కి తిరిగి చూడలేదు. పలు అంతర్జాతీయ మ్యాచ్‌లకు అతడు వ్యాఖ్యాతగా పనిచేశాడు. 1992 వరకు హర్షాభోగ్లే ఆలిండియా రేడియో క్రికెట్ ప్యానెల్లో కొనసాగాడు. 1992లో భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనతో ఆయన దశ తిరిగింది. ఆస్ట్రేలియా బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషనల్ (ఎబిసి) తరఫున కామెంటేటర్‌గా పనిచేశాడు. అయితే హర్షా కన్నా ముందు 1964లో చక్రపాణి ఆస్ట్రేలియా రేడియోలో కామెంట్రీ చేసిన తొలి భారతీయుడు. కామెంట్రీకి కావలసిన మధురమైన గొంతు, భాషపై పట్టు, క్రీడపై అవగాహన వగైరాలు హర్షాభోగ్లేలో ఉండడంతో క్రికెట్ అభిమానులకు ప్రీతిపాత్రమైన వ్యాఖ్యాతగా నిలిచాడు. రేడియో నుండి ఆయన ఏకంగా ఐఎస్‌పిఎన్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లలో స్థిరపడిపోయాడు. రేడియోలో, టెలివిజన్‌లో ఆయన కామెంట్రీకి ఎదురులేదు. హర్షాభోగ్లే 1996 వరకు ఆలిండియా రేడియో ప్యానెల్లో కొనసాగారు. ప్రపంచంలో టెస్ట్ క్రికెట్ ఆడే అన్ని దేశాల్లో ఆయన పర్యటించారు. తన కామెంట్రీ ద్వారా ఎందరో అభిమానులను సంపాదించారు. మంచి రచయిత కూడా అయిన హర్షాభోగ్లే పలు పత్రికల్లో కాలమ్‌లు కూడా రాస్తున్నారు. 1990లో ఇంగ్లండ్ పర్యటించిన భారత క్రికెట్ జట్టుపై 'ది జాయ్ ఆఫ్ ఎ లైఫ్ టైమ్', మహ్మద్ అజారుద్దీన్ జీవిత చరిత్ర మొదలైన పుస్తకాలు రాశారు. ప్రస్తుతం ముంబయిలో స్థిరపడ్డ హర్షాకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఇక అంతా మంచినీళ్ళప్రాయమే!

ఇంటర్వ్యూకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఇ-మెయిల్ పంపాలంటే ఇంగ్లీష్!
కంప్యూటర్ నేర్చుకోవాలంటే ఇంగ్లీష్!
కాంపిటేటివ్ ఎక్జామ్స్ వ్రాయాలంటే ఇంగ్లీష్!
విదేశాలకు వెళ్ళాలంటే ఇంగ్లీష్!
ఎక్కడ చూసినా ఇంగ్లీష్.. ఇంగ్లీష్.. ఇంగ్లీష్..

"నేనూ ఎన్నో విధాల ప్రయత్నించి చూసాను. కాని నేను మాత్రం ఇంగ్లీషులో సరిగ్గా మాట్లాడలేకపోతున్నాను. ఏదైనా తప్పుగా మాట్లాడేస్తానేమో అని భయంగా వున్నది".

ఇదేనా మీ ప్రాబ్లమ్...? NO PROBLEM !

మీచేత సరళంగా ఇంగ్లీషులో మాట్లాడించటానికి సులభమైన ఫార్ములా కనిపెట్టాం. అవును, **'స్పీచ్ జనరేటింగు ఫార్ములా' SGF™** పద్ధతిలో మేము తయారుచేసిన **స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్** పాఠాలను రోజూ అరగంట చదివి ప్రాక్టీసు చేస్తే చాలు.

వ్యాకరణ దోషం లేకుండా వాక్యాలను రూపొందించి వ్రాయటం నేర్చుకొని ఇంగ్లీషులో తడబడకుండా సరళంగా మాట్లాడటానికి మీవల్ల అవుతుంది. ఇప్పటికే **15** లక్షల మంది ఈ శిక్షణ ద్వారా ఫలితం పొందారు.

ఇంకా ఏంటి ఆలోచిస్తున్నారు?

వెంటనే క్రింద వున్న కూపను పూర్తిచేసి పంపండి. కోర్సు పాఠాలు **V.P.P.** ద్వారా మీ ఇంటిని వెతుక్కుంటూ వస్తాయి. పోస్ట్‌మేన్ వద్ద **రూ.395/-** చెల్లించి పాఠాలను తీసుకోండి.

ప్రతిరోజూ అరగంట పాఠాలు చదివి ప్రాక్టీసు చెయ్యండి, ఇంగ్లీషులో గడగడమని మాట్లాడండి.

ఇదిగో కూపన్

Yes, నేను అరగంట సమయం కేటాయించి ఇంగ్లీషు నేర్చుకోవాలని ఆశిస్తున్నాను. నాకు కోర్సు పాఠాలను **V.P.P.** ద్వారా వెంటనే పంపండి. పోస్టుమేన్ వద్ద **రూ.395/-** చెల్లించి తీసుకుంటాను.

పేరు: ....

చిరునామా: ....

....

.... PIN ....

పాఠాలతో పాటు 416 పేజీల ఇంగ్లీష్-తెలుగు డిక్షనరీ ఉచితంగా పొందండి.

VIVEKANANDA INSTITUTE

9 (T), Madley Road, T.Nagar, Chennai - 600 017.

PSKT

వివేకానంద ఇన్‌స్టిట్యూట్
స్పోకన్ ఇంగ్లీష్ ట్రైనింగ్ కోర్స్
ఇక ఇంగ్లీష్ మంచినీళ్ళప్రాయమే!

06/TEL/03/NAGA

వివేకానంద ఇన్‌స్టిట్యూట్‌యొక్క ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: HYDERABAD: (•S.R.NAGAR ☎23714330. •MEHDIPATNAM ☎ 55585223. •DILSUKHNAGAR ☎24044352. •KUKATPALLY ☎ 55341431. •VANASTHALI PURAM ☎24122464) •RAJAHMUNDRY ☎2422003. •KHAMMAM ☎227698. •KAKINADA ☎2386638. •VIJAYAWADA ☎ 2630053. •THIRUPATI ☎2252878. •CUDDAPAH ☎224445. •KURNOOL ☎228770. •NELLORE ☎2327702. •GUNTUR ☎2238541. •VISAKHAPATNAM ☎2738892. •NIZAMABAD ☎235767. •BHIMAVARAM ☎229125. •KARIMNAGAR ☎2234883. •WARANGAL ☎ 2578946. •MIRYALGUDA ☎230130. •ANANTAPUR.

* ముదిగంటి సుజాతారెడ్డి

పత్రిక తెరిస్తే నకిలీ నకిలీ అనే మాటలు కన్పిస్తున్నాయి. ప్రతి వ్యవహారం నకిలీ అయిపోయింది! నకిలీ మందులు, నకిలీ పాలు, నకిలీ సర్టిఫికెట్లు, పాస్‌పోర్టులు. నకిలీ వీసాలు, నకిలీ నోట్లు, నకిలీ స్టాంపులు, చివరకు నకిలీ నక్సలైట్లు కూడా ! పత్రిక ఒడిలో పెట్టుకొని ఆలోచనలో పడిపోయాన్నేను. "ఏం చేస్తున్నావే పేపరు ముందు పెట్టుకొని" అంటూ ప్రవేశించింది లలిత.



నకిలీ ! నకిలీ!

"నకిలీల గురించి ఆలోచిస్తున్నాను" అన్నాన్నేను. "నకిలీ అన్నమాట విన్నదగ్గర్నుంచి నాకు ఏ మందు మింగాలన్నా భయమేస్తుందే సుశ్శీ! బజార్లో దొరికే మందుల్లో ముప్పైశాతం మందులు నకిలీయేనట! నకిలీలను తయారు చేయటంలో మనవాళ్ళకు చాల ప్రతిభవున్నట్లు కన్పిస్తున్నది!"అంది లలిత సోఫాలో కూర్చుంటూ "అంటే ! మనవాళ్ళ సృజనాత్మకత ఈ విధంగా బయటపడ్తున్న దంటావా? లల్లీ! నువ్వన్నది నిజమేనేమో! ఎందుకంటె ఒకసారి రాజమండ్రి సెంట్రల్ జెయిల్ చూసే అవకాశం కలిగిందినాకు. జెయిల్ లోపల ఖైదీలుండే చోటికి తీసుకపోయి చూపించారు. అక్కడ ఒక ఖైదీతో మాట్లాడాను. ఆయన పెద్దాయనే. జెయిల్‌కు ఎందుకు, ఏనేరం చేసి వచ్చావని అడిగాను. నకిలీనోట్లు ముద్రించాం. పట్టుబడి జెయిల్‌కు వచ్చాను. అప్పుడు మాకు కంప్యూటర్లు అందుబాటులో లేవు. ఉంటే ఇంకా దొరకకుండా అసలు నోట్ల లాంటి నోట్లనే వేసివుండేవాళ్ళం అన్నాడు. అట్లా అంటుండే అతని కండ్లల్లో మెరుపు కన్పించింది. నకిలీ వ్యవహారంలో పట్టుబడ్డానే అనే విచారం ఏమీ కన్పించలేదు నాకు. పైగా ఒక ఛాలెంజ్ కన్పించింది ఆ కండ్లల్లో. అది చూసి మరి జెయిల్‌నుంచి బయటికి పోయినంక మళ్ళీ నకిలీ నోట్లు కంప్యూటరు సహాయంతో తయారు చేస్తావా? అని అడిగాను నామాటవిని అతను హాయిగా నవ్వాడు. అట్లా కొందరికి ఈ నకిలీలు తయారు చేయటం ఒక ఛాలెంజింగు పనిగా ఉంటుందేమోననిపించింది నాకు" అన్నాన్నేను ఆ సంఘటనను తలచు కుంటూ. "ఛాలెంజ్ కాదు నా బొందకాదు ! తొందరగా బోలెడు డబ్బు సంపాదించాలని ఈ నకిలీలను తయారు చేస్తారు. నకిలీ మందులు, నకిలీ పాలు వంటివి జనం ఆరోగ్యాలతో ఆటలాడుకోవటంకాదా చెప్పు సుశీ? అటువంటి వాళ్ళను హంతకులుగా పరిగణించి శిక్షలు వేయాలి. అప్పుడుగాని దారికిరారు. అదీగాక మన దగ్గర న్యాయవిచారణ జరిగి శిక్షలు పడేసరికి బోలెడు సమయం పడ్తుంది. ఒక నేరానికి వెంటనే శిక్ష అదీ కఠిన శిక్ష పడితే మళ్ళా ఎవరూ ఆ నేరం జోలికి పోకుండావుంటారు" అంది లలిత ఆవేశంగా. "నువ్వన్నది నిజమే లల్లీ! కాని ప్రజాస్వామికంగా న్యాయవిచారణ జరగాలంటె శిక్షవడటం ఆలస్యమే అవుతుంది! అయినా నకిలీపాలు తయారు చేయటమేంది చెప్పు! నీళ్ళు, పిండి యూరియా ఏమోమో వేసి సింథటిక్‌పాలు తయారుచేస్తున్నారట. అది చదివింతర్వాత పాలను చూస్తేనే భయంవేసిందినాకు. ఏవి అసలు పాలో! ఏవి నకిలీ పాలో! చెప్పలేం !అన్నాన్నేను.

"మరి దొంగ సర్టిఫికెట్ల సంగతేమిటి? వేలు లక్షల్లో డబ్బు తీసుకొని నకిలీ సర్టిఫికెట్లు తయారుచేసి ఇస్తున్నారట" అంది లలిత ఆశ్చర్యం దాచుకోకుండా.

"అంటే జనం కూడా నకిలీ సరిఫికెట్ల కోసం డబ్బు పోస్తున్నారన్నమాటే కద! ఆ విధంగా నకిలీ వ్యాపారాన్ని ప్రజలు కూడా ప్రోత్సహిస్తున్నారీ విషయంలో... నా మాట పూర్తికాక ముందే లలిత అందుకుంది "ప్రజలేం ఖర్మ! నాయకులే అక్రమార్జనలు చాలవని ఈ నకిలీ నోట్లు, నకిలీ స్టాంపుల వ్యవహారంలో కూడా మద్దతునిస్తున్నారు. అమాయకంగా ప్రజలు దాంట్లో ఇరుక్కుంటున్నారు. నకిలీ స్టాంపు పేపర్లతో కష్టార్జితంతో ఇల్లో, ప్లాటో కొనుక్కొని రిజిస్ట్రేషన్ చేయించుకొని మోసపోతున్నారు. నకిలీ స్టాంపులతో ఆ రిజిస్ట్రేషన్ చెల్లదని అంటె జనులే కద నష్టపోయేది ! నాయకులదేం పోతుంది! నాయకులతోపాటు పెద్ద పెద్ద ఆఫీసర్లు వున్నారంటున్నారు. అంటే ! డబ్బు ఆశతో మన సమాజం ఇంతగా దిగజారిపోయిందని తెలుస్తున్నది !" అంది లలిత మళ్ళా ఆవేశపడుతూ దిగుతూ. ఇవిగాక పెట్రోల్‌లో కల్తీలు-సిమెంటులో కల్తీలు-పాలు నూనెల్లో కల్తీలు - అట్లా కల్తీలు తప్పటం లేదు. ఈ బాధలు పోగా నకిలీ వ్యవహారాలు ! వీటితో ప్రజలకు నిత్యజీవితం దుర్భరంగా మారుతున్నది. ప్రతిదీ ప్రైవేటైజేషన్ అంటూ ప్రభుత్వం బాధ్యతలనుంచి చేతులు దులుపుకుంటున్నది. అటువంటప్పుడు ఇటువంటి నకిలీలు, కల్తీలు, స్కామ్‌లతో వేలకోట్లల్లో ప్రజాధనం నష్టంకాకుండా పరిరక్షించటం లేదంటె ప్రజల్లో అభద్రత వ్యాపిస్తున్నది. దాంతో మమ్మల్ని ఆదుకునేవాళ్ళెవరూ లేరన్నట్లుగా ఆత్మహత్యల పాలవుతున్నారు. ప్రజాధనం ప్రజల శ్రేయస్సుకు ఖర్చు కావటంలేదు. ముఖ్యంగా గ్రామీణ ప్రజలు ఏ అభివృద్ధి కార్యక్రమాలు అందక నిరాశా నిస్పృహలకు గురవుతున్నారు. ఎంత కష్టపడ్డా ఫలితం లేకుండా వుంది. కోట్లకొద్ది డబ్బు నకిలీల పాలుకాకుండా సామాన్యప్రజాశ్రేయస్సుకు ఉపయోగించే సామర్థ్యం ప్రభుత్వాలకుండాలి! ఈ విధంగా ప్రజాధనం కొల్లగొట్టబడితే దానికి బాధ్యులు ఎవరు ? దిక్కూమొక్కూలేని రాజ్యం అయిపోయిందే అని ప్రజల్లో విశ్వాసం పోతున్నది ! దాంతో రాజకీయ అస్థిరత అవిశ్వాసాలు ఏర్పడుతున్నాయి!" అన్నాన్నేను నిరాశ ఆవరించిన మనస్సుతో. ●

* పుప్పాల కృష్ణమూర్తి

విశాల రాజ్యాన్ని భావనాసేనుడు పరిపాలిస్తున్నాడు. ఆయనోసారి మారువేషంలో నగరంలో తిరుగుతూ సంత జరిగే చోటుకు వచ్చాడు. నలుగురు కుమ్మరులు ఒకచోట చేరి తాము చేసిన నల్లని కుండలు అమ్మకానికి పెట్టారు. వారిలో శాంతయ్య అనే యువకుడు వున్నాడు. అతను మిగతావారికి భిన్నంగా ఎఱ్ఱ మట్టితో ఎత్తుగా, సన్నని మూతి వున్న కుండలు తయారుచేశాడు. దాని పైన లతలు తీర్చబడి ఎంతో కళాత్మకంగా కనిపించాయి. రాజుగారిని అవి రెండూ బాగా ఆకర్షించాయి.

"వీటిని ఎవరు తయారుచేస్తున్నారు? వాళ్లెక్కడుంటారు?" అని ఆసక్తిగా అడిగాడు వర్తకుడి వేషంలో వున్న రాజు.

"నేనే చేశానండి. మా ఊరి పక్కనున్న నది దగ్గర ఎఱ్రమట్టి దొరికింది. దాంతో సాధారణ కుండకు భిన్నంగా ఆలోచించి, ఈ కూజాలు చేశాను. వీటిని తయారుచేయాలంటే చాలా సమయం తీసుకుంటుంది. మామూలుగా రేగడి మట్టితో రోజుకు పదికుండలు చేసేవాడిని. కానీ ఈ కూజాలు రెండు మాత్రమే చేయగలుగుతున్నాను. సాదా కుండ కంటే ఈ కూజాలో నీళ్లు ఎక్కువ చల్లగా వుంటాయి. నీళ్లు కూడా ఎక్కువ పడతాయి. ఈ కూజా నీరు తాగితే శరీరానికి ఎంతో చలవ చేస్తుంది. చక్కటి ఆరోగ్యకారి" అని వివరంగా చెప్పాడు.

"ఖరీదెంత?" అడిగాడు రాజు.

"సాదా కుండ రెండు వరహాలైతే, ఈ కుండ ఒక్కటే పది వరహాలు. అమ్మకాలు ఎలా వుంటాయో చూద్దామని ఓ ప్రయోగం చేశాను. అమ్ముడుపోకపోతే మళ్లీ ఈ కూజాలు తయారుచేయను" అన్నాడు.

అతని సృజనాత్మకతను అభినందించి, ఇరవై వరహాలిచ్చి రెండు కూజాలు తీసుకుని రాజభవనానికెళ్లాడు రాజు. ఒకటి పట్టపురాణికి ఇచ్చి, అంతఃపురంలో పెట్టించాడు. మరోటి ఆ రోజే వచ్చిన చంద్రగిరి రాజ్య రాయబారికి ఇచ్చి "దీనిని మా కానుకగా మీ రాజుగారికివ్వండి" అని చెప్పాడు. రాయబారి కూజాను తీసుకెళ్లి అంతఃపురంలో వున్న సూర్యసేనుడికి అందించాడు. రాజు దానిని పక్కనే వున్న పెద్దరాణికి ఇచ్చాడు. ఎఱ్రటి అందమైన కొత్తరకం కుండని పెద్దరాణికి బహుకరించాడని తెలిసిన మిగతా ఇద్దరు రాణులు అలకపాన్పులెక్కారు. 'అలాంటి కుండ మాకూ ఒకటి ఇచ్చేదాక చీకటి గదిలోంచి బయటకురామని భీష్మించుకు కూర్చున్నారు. వెంటనే రాజు విశాల రాజ్యానికో దూతను పంపి, "గతంలో బహూకరించిన కూజాల వంటివి మరో రెండు తొందరగా కావాలి" అని కబురు పంపాడు.

వర్తకుడు కొన్న తర్వాత శాంతయ్య మరో నాలుగు అలాంటి కూజాలనే తయారుచేశాడు. కానీ, అంత ధరపెట్టి ఎవరూ కొనకపోవడంతో ఒక్కొక్కటి నాలుగు వరహాలకే అమ్ముకున్నాడు. ఆ తర్వాత ఎఱ్రటి కూజాలు చేయడం మానేసి, నల్లని కుండలు చేస్తూ అందరిలాగే అమ్ముకోసాగాడు.

ఓ రోజు రాత్రి రాజభటుడు వచ్చి, "రాజప్రాసాదానికి నాలుగు కూజాలు పంపాల్సిందిగా రాజుగారి ఆజ్ఞ" అని చెప్పి వెళ్తూ... వెళ్తూ... ఆ రోజు వర్తకుడి వేషంలో వచ్చి కూజాలు కొన్నది రాజేనని చెప్పాడు.

శాంతయ్య సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యాడు. వెంటనే నాలుగు కూజాలు శ్రద్ధగా చేసి రాజప్రాసాదానికి పంపాడు.

సూర్యసేనుడు తన భార్యలకు కూజాలు ఇచ్చాడు. వారు తమ దగ్గర పనిచేసే రాజోద్యోగుల భార్యలకు వాటిని చూపించి మురిసిపోయారు. రాజోద్యోగుల భార్యలు, భర్తలతో 'అలాంటి కూజాలు మన ఇంట్లో కూడా వుండాల్సిందే' అని పోరుపెట్టారు. ఉద్యోగుల విన్నపం మీద ఒక వంద కూజాలు పంపమని, వాటికి తగిన ధర చెల్లిస్తామని సూర్యసేనుడు కబురు పంపాడు. ఒక్కసారే అంత గిరాకీ రావడంతో రాజు ఆలోచనలో పడ్డాడు. వెంటనే శాంతయ్యను పిలిచి "నీకెంత ధనం కావాలో అప్పు రూపేణా తీసుకో. సరిపడినంత మంది పనివాళ్లను పెట్టుకో. సాధ్యమైనంత తొందరగా రెండు వందల కూజాలు తయారుచెయ్యి. ఇదిగో వెయ్యి వరహాలు" అని ధనం అందించాడు.

ఇదంతా కలకాదని తెలుసుకోవడానికి శాంతయ్యకు చాలాసేపు పట్టింది. ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరై పరుగు పరుగున ఇంటికి చేరుకున్నాడు. బండ్ల కొద్దీ ఎఱ్రటి మట్టి తోలించి, పదిమంది పనివాళ్లను పెట్టుకుని నెలరోజుల్లో రెండు వందల కూజాలు తయారుచేశాడు. రాజు వాటిని పక్క రాజ్యానికి పంపాడు.

ఎఱ్రటి కూజాలకు గిరాకీ వచ్చిన విషయం తెలుసుకున్న విశాల దేశం రాజోద్యోగులు, వర్తకులు తమకూ అలాంటివి కావాలన్నారు.

అదే మనుషులను ఉపయోగించుకుంటూ కోరిన వారికల్లా తయారుచేసి ఇచ్చాడు శాంతయ్య. తర్వాత సామాన్యులు కూడా కొనుక్కునే ధరలో వివిధ ఆకారాల్లో కుండలు తయారు చేసిపెట్టాడు.

ఇప్పుడు శాంతయ్య చేతికింద చాలామంది పని నేర్చుకుంటున్నారు. వారంతా స్వంతంగా కూజాలు చేసి డబ్బు సంపాదించుకుంటున్నారు. శాంతయ్య ఇల్లు ఒక కర్మాగారంలా మారిపోయింది. అతడు చేసే కుండలు దేశవిదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. పెద్ద ధనవంతుడైపోయాడు. ఆ రాజ్యానికి ఎంతో విదేశీ మారక ద్రవ్యం సమకూరుతోంది.

శాంతయ్య మిగిలినవారికంటే భిన్నంగా ఆలోచించి, విభిన్నంగా కూజాలు తయారుచేయడం వల్లనే విశాల రాజ్యం ఒక ధనిక దేశంగా మారింది.



ఇది ఏం బొమ్మ?

హాయ్ నేస్తాలూ! నండే కదా. సరదాగా గడిపేస్తున్నారా! సరే. మీకోసం ఇవాళ ఇంతకుముందు ఎక్కడా చూడని, చదవని మేజిక్ తీసుకొచ్చాను. ఇక్కడ ఒక బొమ్మ వుందికదా. ఆ బొమ్మ చూస్తే ఏమనిపిస్తోంది? ఏంటి? ఇంతసేపు ఆలోచిస్తున్నారు? గబాల్న చెప్పాలి. 'ఏముంది? ఓ పెద్దమనిషి మూతిమీద వేలేసుకుని సీరియస్‌గా ఆలోచిస్తున్నాడు' అంటున్నారు కొందరు చిన్నారులు. కానీ చిన్నారులూ... ఇక్కడే మీరు వప్పులో కాలేశారు. మరోసారి బాగా

మేజిక్! మేజిక్!!

పరిశీలించి చూసి చెప్పండి. 'మరోసారి కాదు కదా మరెన్నిసార్లు చూసినా అంతేనండి. ఓ ముసలాయన ఆలోచిస్తూ నిలబడ్డాడు అంతే' అంటున్నారు కొందరు. కానీ పిల్లలూ... మీకో మంత్రం చెప్తాను. జాగ్రత్తగా చదివి స్పష్టంగా అనండి. ఓకేనా. అబ్రకదబ్ర... అబ్రకదబ్ర... ముసలాడు దబ్ర... అమ్మాయి కావాలి దబ్ర.. మరి పెద్దగా అన్నారా. ఆ... ఇప్పుడు చూడండి. మీకు ఓ మహిళ మొహం కనిపిస్తోందా! కళ్లు, ముక్కు, నోరు... అన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయికదూ. మరి అదే మేజిక్ అంటే. మీ స్నేహితులకు కూడా ఈ బొమ్మ చూపించి అడగండి. మంత్రం మాత్రం చదవనివ్వమాకండి. మీరూ చెప్పమాకండి. కాసేపు ఏడిపించాక అప్పుడు అసలు విషయం చెప్పండి. ఓకేనా!

చుక్కలు కలపండి!

చిన్నారి చిత్రకారులు



జె.బి.యం.కుమార్, 7వ తగతి, రఘు ట్యూషన్ సెంటర్, పామర్రు.

బి.సిద్దార్థ, 6వ తరగతి, నల్లగొండ.

ఒ.వేణు, 9వ తరగతి, రాహుల్‌స్కూల్, చీరాల.

ఎం.విజయ్, 7వ తరగతి, కౌషిక్ విద్యామందిర్, విద్యానగర్, మిర్యాలగూడ

క్విజ్-92

1. లీపు సంవత్సరంలో ఎన్ని రోజులుంటాయి?
   ఎ. 366 రోజులు
   బి. 365 రోజులు
2. కాలాన్ని బట్టి వీచే పవనాలను ఏమంటారు?
   ఎ. రుతు పవనాలు బి. వ్యాపార పవనాలు
3. హిరోషిమా, నాగసాకి ఏ దేశంలో వున్నాయి?
   ఎ. జర్మనీ బి. జపాన్
4. జాతీయస్థాయిలో మన అధికార భాష?
   ఎ. హిందీ బి. ఇంగ్లీష్
5. బట్టలను పాడు చేసే కీటకాలు ఏవి?
   ఎ.బొద్దింకలు బి. సిల్వర్‌ఫిష్‌లు
6. H_2O అనగా ?
   ఎ. నీటి అణువు సంకేతము బి. బొగ్గు సంకేతము
7. 'ముద్రా రాక్షసం' రచించినది?
   ఎ.విశాఖదత్తుడు బి.పద్మనాభుడు
8. 'ల్యాండ్ ఆఫ్ లిల్లీస్' అని ఏ దేశాన్ని పిలుస్తారు?
   ఎ. అమెరికా బి. కెనడా
9. అడవులను నరికివేయడం వలన తగ్గే వాయువు?
   ఎ. కార్బన్ డై ఆక్సైడ్ బి.ఆక్సిజన్
10. ఈ ఫొటోలోని వ్యక్తి పేరేంటి?
    ఎ.గిరీష్ కర్నాడ్
    బి.జావేద్ అక్తర్

క్విజ్ 91కి జవాబులు

1. పొటాషియం పర్మాంగనేట్ 2. 2 1/2 మీటర్లు 3. పట్టు బట్టలు 4. హైడ్రోజన్, ఆక్సిజన్ 5. బ్రహ్మజెముడు 6. విలియం బెంటింగ్ 7. ధృవపు ఎలుగుబంటు 8. చైత్రం 9. కేరళ 10. స్టీవ్ వా

క్విజ్ 90కి సరైన సమాధానాలు రాసిన వారు :

ఎం.విజయలక్ష్మి, 9వ తరగతి, గవరపాలెం, అనకాపల్లి. **టి.ప్రవల్లికా రాణి**, 8వ తరగతి, ఒంగోలు, ప్రకాశం. **బి.యర్రయ్య**, 10వ తరగతి, **ఎం.వెంకటేశ్వర్లు**, 5వ తరగతి, లక్ష్మిపేట, ఎమ్మిగనూరు. **ఎల్.రాఘవరావు**, 7వ తరగతి, పొందూరు. **వి.కామేశ్వరరావు**, 8వ తరగతి, అరసవిల్లి, శ్రీకాకుళం.

కలం స్నేహం

పేరు: కె. చందనశ్రీ అంజని,
వయసు : 8 సం॥
చదువు : 3వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, పేపరు చదవడం, ఆడుకోవడం.
పూర్తి చిరునామా: కె. చందనశ్రీ అంజని, డాటరాఫ్ కె.నారాయణ, శ్రీ బాలాజీ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ఎమ్ఎల్ఎ వీధి, ఖాజీపేట, కడప.

పేరు: బి.ప్రకాష్,
వయసు : 14 సం॥
చదువు : 9 వ తరగతి
హాబీలు : టీవీ చూడడం, ఆడుకోవడం.
పూర్తి చిరునామా : బి.ప్రకాష్, సన్నాఫ్ బి.బాలస్వామి, పొట్టిపాడు, ఉంగుటూరు మండలం, కృష్ణాజిల్లా-521286.



లేడి -నక్క -కాకి కథ

అప్పటినుంచి లేడి, కాకి, నక్క ఎంతో స్నేహంగా మెలగసాగాయి. కానీ... నక్క మనసులో మాత్రం ఓ దురాలోచన వస్తూనే వుంది. ఎలాగైనా లేడిని చంపి తినాలని చూస్తోంది. ఓరోజు నక్క లేడి దగ్గరకు వచ్చి 'మిత్రమా! ఈ వనంలో దట్టంగా పైరు పెరిగిన పొలం చూశాను. నువ్వు ఎంచక్కా తిరిగేపని లేకుండా హాయిగా తినొచ్చు' అంది.

లేడి నక్కతో వెళ్లి ఆ పొలం చూసింది. సంతోషించింది. రోజూ ఆ పైరు దగ్గరకు వెళ్లి పొట్టనిండా తినసాగింది. ఆ పొలం రైతు ఈ విషయం గమనించాడు. ఎలాగైనా దాన్ని చంపాలనుకున్నాడు. వల పన్నాడు. కానీ ఈ విషయాలేవీ తెలియని లేడి ఎప్పటిలానే పొలం వెళ్లి వలలో చిక్కుకుంది. ఎంత గింజుకున్నా వల నుంచి బైటపడలేకపోయింది. తన మిత్రుడు నక్క వస్తేనన్నా విడిపిస్తాడని ఆశపడింది. కొద్దిసేపటికి నక్క అక్కడకు రానే వచ్చింది. వలలో చిక్కిన లేడిని చూసి 'ఆహా! ఈ నాటికి నాకు దాని మాంసం తినే అవకాశం చిక్కింది' అనుకుంది. పైకి మాత్రం 'అయ్యో లేడిబావా! ఎంత ప్రమాదం వచ్చిపడింది' అంది.

దానికి లేడి సంతోషపడిపోయి 'లేడి బావా! వచ్చావా!! రైతు వచ్చే వేళయింది. వెంటనే నన్ను విడిపించు' అంది. నక్క వల కొరకబోతూ ఆగి 'లేడిబావా! ఈ వలను నరాలతో అల్లినట్టున్నారు. ఈ రోజు ఆదివారం. నేను నరాలను ముట్టకూడదు. ఈ పనికాక



ఇంకేం చెయ్యమన్నా చేస్తాను' అంటూ అక్కడినుంచి పోయి ఒక పొద చాటున దాక్కుంది.

ఈలోగా అక్కడికి కాకి వచ్చి విషయం అడిగింది. 'ఏమని చెప్పను నేస్తం? నువ్వు చెప్పిన మాట వినకపోవడం వల్లే ఇదంతా జరిగింది. అది ఇక్కడే ఎక్కడో దాక్కుంది. రైతు వచ్చి నన్ను చంపేస్తే మాంసం తిందామని చూస్తోంది' అని చెప్పింది బాధగా.

సరిగ్గా అదే సమయంలో దుడ్డు కర్ర పట్టుకుని రైతు అటుగా రావడం చూసింది కాకి. 'మిత్రమా నిన్ను చంపడానికి రైతు వస్తున్నాడు. నువ్వు ఊపిరి బిగబట్టి చనిపోయినట్టు నటించు. నేను నీ కళ్లల్లో పొడుస్తున్నట్టు నటిస్తాను' అని చెప్పింది సంతోషంగా.
లేడి అలాగే చేసింది. రైతు వచ్చి లేడి చచ్చిందనుకుని వల తీశాడు. ముందుగా అనుకున్న ప్రకారం కాకి అరిచింది. లేడి రివ్వున పరిగెత్తింది. 'అర్రే! మాయలేడి నన్ను ఎంత మోసం చేసింది? ' అని కోపంగా చేతిలోని దుడ్డుకర్రను లేడికి గురిచూసి విసిరాడు. కాని అది గురితప్పి పొదచాటున దాక్కున్న నక్కకు తగిలి చచ్చింది.
'దీని వల్ల ఏం తెలుస్తోంది? ఇతరులకు హాని కలిగించాలనుకునేవారు తామే చెడిపోతారు' అని హిరణ్యకుడనే ఎలుక లఘుపతనకమనే కాకితో చెప్పింది.

అప్పుడు లఘుపతనకం 'ఇన్ని మాటలెందుకు? నీతో స్నేహం చేద్దామని వచ్చిన నన్ను చెడుగా భావిస్తున్నావు. నిన్ను తింటే నా కడుపు నిండుతుందా? నా మాట మన్నించి చిత్రగ్రీవునితో చేసినట్టే నాతోనూ స్నేహం చెయ్యి. అంత వరకు నేను నిన్ను విడిచిపెట్టను. నీ వంటి మంచివాడి స్నేహం పొందలేని జీవితం ఎందుకు?' అంది.

కానీ అందుకు హిరణ్యకుడు అంగీకరించలేదు. అయినప్పటికీ లఘుపతనకం వదలలేదు. తనతో స్నేహం చేయకపోతే ప్రాణం విడుస్తానంది. కాకి పట్టుదల చూసి సంతోషించి దానితో స్నేహం చేయడానికి అంగీకరించింది ఎలుక. ఆనాటినుంచి అవి రెండూ స్నేహంగా వుండసాగాయి.

✻డా॥ కె.ఎల్.వి.ప్రసాద్

జీవితం

(గత సంచిక తరువాయి)

సరిగ్గా సాయంత్రం ఆరున్నర గంటలకి 'రెస్టారెంట్' దగ్గర మీకోసం ఎదురు చూస్తుంటాను. మిగిలిన విషయాలు మీ సమక్షంలో – సీత"

ఉత్తరం మడిచి జేబులో పెట్టుకున్నాను. సీత నన్ను ఎందుకు ఆహ్వానించిందో బొత్తిగా అర్థం కాలేదు. కనీసం రెండు మూడుసార్లయినా ఇద్దరూ కలిసి మాట్లాడుకున్న సంఘటనలు లేవు. ఈ అమ్మాయి ధైర్యానికి నిజంగా మెచ్చుకోవలసిందే! నా సంగతి తెలిసి కూడా, ఎందుకింత నమ్మకం కుదిరిందామెకు నా మీద!

రకరకాల ఆలోచనలు నా మెదడు నిండి నిండిపోయి అలల ఘోషతో అల్లకల్లోలమైన సముద్రంలా అయిపోయింది నా మనస్సు.

అయినా సీత ఆహ్వానాన్ని మన్నించడానికే నిర్ణయించుకున్నాను.

* * *

కామేశ్వర్రావ్, కనకశేఖరం కూడా మాతోనే కలిసి మెడిసిన్ చేశారు. ఫైనల్ ఇయర్‌లో కొన్ని సబ్జెక్టులు మిగిలిపోవడంతో మాతో వెనకబడిపోయి వాళ్ళు 'రిఫర్డ్' అయ్యారు.

మెడిసిన్ పాస్ అయి, హౌస్ సర్జన్సీ పూర్తి కాగానే, గవర్నమెంట్ మెడికల్ ఆఫీసర్‌గా ఉద్యోగం రావడంతో విశాఖ జిల్లా భీమునిపట్నంలో ఇంచుమించుగా సెటిల్ అయిపోయాను నేను.

భీమ్లీ జీవితం అక్కడి వాతావరణం, అక్కడి సమస్యలు ఎప్పటికప్పుడు పాతమిత్రుల గురించి, బంధువుల గురించి, తెలుసుకునేంత సమయం దొరికేది కాదు.

డా॥ రాజకుమార్ మాత్రం నిత్యం నాకు కాంటాక్టులో ఉండేవాడు. ఏమైనా ముఖ్య విశేషాలుంటే, హైదరాబాద్‌లో ఇద్దరం కలుసుకున్నప్పుడు చెబుతుండేవాడు. అంతకుమించి అలాంటి విషయాల మీద పెద్దగా శ్రద్ధ చూపేవాణ్ణి కాదు. అయితే, ఎప్పుడూ కామేశ్వరరావు గురించి గాని, కనకశేఖరం గురించి గాని మేము చర్చించుకోలేదు.

ఈసారి వాళ్ళిద్దరి గురించి రాజ్ చెప్పిన విషయాలు నన్ను విషాదంలోకి నెట్టేశాయి.

కనకశేఖరం మెడిసిన్ కంప్లీట్ చేసిన తరువాత హౌస్ సర్జన్సీ పూర్తి చేసి, సీనియర్ హౌస్‌మెన్‌షిప్ కోసం 'గోవా'కి వెళ్ళినప్పుడు, అక్కడ స్కూటర్ యాక్సిడెంట్‌లో తలకు బలంగా దెబ్బలు తగలడం వల్ల చనిపోయాడని తెలిసి ఎంతో బాధపడ్డాను.

కనకశేఖరం చదువులో అంత చురుగ్గా ఉండేవాడు కాదుగాని, చిత్రలేఖనంలో, కవిత్వం రాయడంలో మంచి అభిరుచి, నైపుణ్యం ప్రదర్శించేవాడు. ప్రతి తెలుగు వారపత్రికలోనూ అతను గీసిన వ్యంగ్యంతో కూడిన



కార్టూన్లుండేవి.

చదువుతుండగానే, అతను రాసిన కవితలను సంపుటిగా ముద్రించిన ఘనుడు. నాకు కూడా కాస్త కాగితాలు కరాబు చేసే అలవాటు ఉండడం వల్ల, మేమిద్దరం తరచుగా కలుసుకుంటుండేవాళ్ళం. కనకశేఖరం తన వైద్యవృత్తితో పాటు, మంచి రచయితగా, చిత్రకారుడిగా పాపులర్ అవుతాడని ఊహించేవాడిని కాని అతని అకాల మరణం గురించి తెలిశాక నా మనస్సంతా వికలమైపోయింది.

కనకశేఖరం, కామేశ్వరరావు కవలపిల్లల మాదిరిగా ఉండేవారు. ఇద్దరిలోనూ కామేశ్వరరావు కాస్త అందంగా, ఆకర్షణీయంగా కనిపించేవాడు. గిరజాల జుత్తు, చెరగని క్రాపు, నలగని బట్టలు, ఎప్పుడూ చాలా నీట్‌గా ఉండేవాడు. దీనికి తోడు కామేశ్వరరావు పాటలు కూడా పాడేవాడు. అతని గొంతు శ్రావ్యంగా, మధురంగా ఎంతో వినసొంపుగా ఉండేది.

మెడికల్ కాలేజీలో ఎలాంటి ఫంక్షన్ జరిగినా కామేశ్వరరావు పాటలు, మిమిక్రి తప్పనిసరిగా ఉండేవి. మూకాభినయంలో అతను ప్రత్యేకతను ప్రదర్శిస్తుండేవాడు. వైద్య సంబంధమైన పదాలను సినిమా మాటల్లో ఇరికించి కాస్త హాస్యం జోడించి, పాటలు పాడుతుండేవాడు. కామేశ్వరరావుకి మగస్నేహితులకి ధీటుగా కాలేజి అమ్మాయిల ఫాలోయింగ్ బాగా ఉండేది. ప్రతి వాళ్ళు అతనితో మాట్లాడాలని, అతనితో స్నేహం చేయాలని ఉవ్విళ్ళూరుతుండేవారు. ఎందరో అమ్మాయిలు, అతణ్ణి బుట్టలో వేసుకోవాలని, తమ అందచందాలను అతనిముందు అధికంగా ప్రదర్శిస్తుండేవారు. మన కామేశ్వరరావు మాత్రం అంటీ అంటనట్లు, పొడిపొడిగా మాట్లాడి, మెల్లగా అక్కడి నుంచి జారుకునేవాడు.

"తను పెద్ద అందగాడినని, గాయకుడనని ఫోజు" అని కొంతమంది ఆడపిల్లలు ఆడిపోసుకుంటే,

"ఇలాంటి వాళ్ళని చాలా మందిని చూశాంలే! ముందు ఇట్లానే ప్రవర్తిస్తారు. తర్వాత వాళ్ళే లైన్లోకి వస్తారు. మన చుట్టూరా ప్రదక్షిణాలు చేస్తారు. ఈ అబ్బాయిల సంగతి ఎవరికి తెలీదని!!" అని మరికొందరు మూతిని మూడు వంకర్లు తిప్పుతుండేవారు.

నిజంగా ఇప్పటికీ, నాకు కూడా అన్పిస్తుంటుంది. ఎంతో అందమైన, అప్సరసల్లాంటి అమ్మాయిలు ప్రేమిస్తున్నామని, పెళ్ళి చేసుకొమ్మని వెంటబడుతుంటే, వాళ్ళని పురుగుల్ని దులిపేసినట్లు దులిపేయడం ఇంకా నాకు గుర్తుంది. అతని ప్రవర్తన పట్ల మేము కూడా ఆశ్చర్యపోతుండేవాళ్ళం. వీళ్ళందరిని మించిన అమ్మాయి మరొకరు అతని దృష్టిలో ఉందేమో అనుకునే వాళ్ళం.

అలాంటి డా॥ కామేశ్వరరావు, మంచి సర్జన్‌గా పేరు ప్రఖ్యాతులు సంపాదించిన కామేశ్వరరావు, అలా ఎందుకు? ఎలా? అ... ఊబిలో కూరుకుపోయాడో అసలు అర్థం కావడం లేదు.

* * *

కామేశ్వరరావు చిన్నప్పటి నుంచి తన పెద్దన్నయ్య కృష్ణమూర్తి దగ్గరే పెరిగాడు. తల్లిదండ్రులు తమ స్వగ్రామం. హైదరాబాద్‌కి ఆరు వందల కిలోమీటర్ల దూరంలోని ఒక కుగ్రామంలో ఉంటున్నారు అన్నగారు అప్పటికే హైదరాబాద్‌లో సెటిల్ కావడంవల్ల, కామేశ్వరరావు అతని అన్నయ్య ఇంట్లోనే ఉండి మెడిసిన్ పూర్తి చేశాడు. కామేశ్వరరావు పేరుకి ముందు 'డాక్టర్' టైటిల్ వచ్చేసరికి కృష్ణమూర్తి చీఫ్ ఇంజనీర్‌గా రిటైర్ అయ్యాడు.

ఆ... రోజు, కృష్ణమూర్తి ఒక్కడే ఇంట్లో ఉన్నాడు. కామేశ్వరరావుతో సహా కుటుంబ సభ్యులంతా

దగ్గరి బంధువుల ఇంట్లో ఫంక్షన్ ఉంటే అక్కడికి వెళ్ళారు. అప్పుడు సరిగ్గా రాత్రి 9 గంటలు అయి ఉంటుంది. ఒంట్లో కాస్త నలతగా వుండడం వల్ల కృష్ణమూర్తి అప్పటికే నిద్రాదేవిని కౌగిలించుకొని పెద్ద పెద్ద శబ్దాలతో గురక పెడుతున్నాడు. మధ్యలో బాత్‌రూమ్‌కి వెళ్ళడానికని లేచి కూర్చునేసరికి, తలుపు మీద టక్... టక్' అన్న శబ్దం ఏకధాటిగా వినవస్తుంటే, చాలాసేపటి నుంచి ఎవరో తలుపుకొడ్తున్నారని గ్రహించి, అది కూడా ఇంట్లో వాళ్ళే అయి ఉంటారని హడావిడిగా వెళ్ళి తలుపు బోల్టు తీశాడు కృష్ణమూర్తి. తలుపు తెరుచుకుందో లేదో నలుగురు ఆగంతకులు వేగంగా ఇంట్లో ప్రవేశించి –

"కృష్ణమూర్తిగారంటే మీరేనా?" అన్నాడు అందులోని ఒక వ్యక్తి ఎంతో మర్యాదగా.

"అవును నేనే! ఇంతకీ, అసలు మీరెవరు?" అన్నాడు. కొంచెం ఆశ్చర్యంగా, కొంచెం భయంగా వాళ్ళ వంక చూస్తూ.

"మేము ఎవరమో, ఎందుకు ఇక్కడికి వచ్చామో మీకు తర్వాత తెలుస్తుంది మూర్తిగారూ! మీరైతే మా గురించి ఏ రకంగానూ భయపడవలసిన అవసరం లేదు. మీకు ఎలాంటి హాని తలపెట్టడానికి మేము ఇక్కడికి రాలేదు. ముందు మీరు ఆ కుర్చీలో కూర్చోండి, మీతో కొన్ని విషయాలు మాట్లాడాలి" అన్నాడు ఆ నలుగురిలోను కాస్త వయసున్న పెద్ద మనిషి.

ప్రతిరోజూ వార్తా పత్రికల్లో క్రమం తప్పకుండా చదువుతున్న దొంగల గురించి, దొంగతనాల గురించి, స్యూడోనక్సలైట్ల గురించి, నక్సలైట్ల గురించి గుర్తొచ్చి కాస్త భయపడ్డాడు కృష్ణమూర్తి.

ఏమో, నాకివేమీ అర్థం కావడం లేదు. నాకిదంతా అయోమయంగా వుంది. నేను అసలే 'బి.పి.' పేషెంటుని గుండె జబ్బుతో బాధపడుతున్నాను" అన్నాడు ఖంగారుగా కృష్ణమూర్తి.

"మేము చెప్పే విషయాలు మీరు సావధానంగా వింటే చాలు. మీరు అనవసరంగా హైరానా పడవలసిన అవసరం లేదు. 'బి.పి.'ని పెంచుకొనవలసిన అవసరమూ లేదు" అన్నారు అందరూ ముక్త కంఠంతో.

వాళ్ళు ఏదో సీరియస్ మేటర్ చెప్పదలిచారన్న నిర్ణయానికి వచ్చిన కృష్ణమూర్తి ఏమిటో చెప్పమన్నట్లుగా, ఆందోళనగా వాళ్ళవైపు చూశాడు.

"మూర్తిగారూ! డాక్టరు కామేశ్వరరావు మీ తమ్ముడే కదూ!"

"అవును, వాణ్ణి నేనే పెంచి పెద్ద చేశాను. నా కొడుకు కంటే, నాకు 'వాడే' ఎక్కువ...." అని సందేహంగా.

"అయితే – నా తమ్ముడు మీకేమీ అన్యాయం తలపెట్టాడు బాబూ!" అన్నాడు దీనంగా కృష్ణమూర్తి.

"మీ తమ్ముడి మీద మీకున్న ప్రేమ. మమకారం ఎలాంటివో మాకు తెలుసు! అందుకే సరాసరి మీ దగ్గరి కొచ్చాం" అన్నారు వాళ్లు.

"అసలు, సంగతేమిటో చెప్పడం లేదు మీరు!" అన్నాడు భయం, భయంగా కృష్ణమూర్తి.

"మూర్తిగారూ! మీ తమ్ముడి మీద మీకెంత ప్రేమ ఉందో, మా చెల్లెలి మీద కూడా మాకు అంతకు మించిన ప్రేమ ఉంది" అన్నాడు ఆ నలుగురిలోను, కాస్త నల్లగా, తుమ్మ మొద్దులా ఉన్న వ్యక్తి.

"ఏమిటో బాబూ! మీరు చెప్పేదంతా అయోమయంగా ఉంది నాకు..." అన్నాడు ముఖం మీద పట్టిన స్వేద బిందువుల్ని తుడుచుకుంటూ కృష్ణమూర్తి.

"మేము కూడా అయోమయ అవస్థ నుంచి కాస్త తేరుకున్నాకే మీ దగ్గరికి రాగలిగాం. మీ దగ్గర న్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఇక్కడికి వచ్చాం" అన్నారు అందరూ ఒకేసారి.

"అసలు విషయం..." అని కృష్ణమూర్తి అంటుండగా–

"ఇప్పుడు అసలు విషయానికే వస్తున్నాం. మా చెల్లెలు వసుంధర హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్స్‌గా పని చేస్తోంది. ఆమెను మీ తమ్ముడయిన సదరు డా॥ కామేశ్వరరావుగారు ప్రేమించి, ఆపైన పెళ్ళి చేసుకుంటానని ఆశ పెట్టి, అన్ని రకాలుగాను ఆమెను ఉపయోగించుకొని, ఇప్పుడు – నాదారి నాది, నీ దారి నీది అంటున్నాడట... ఇదేమైనా న్యాయంగా ఉందంటారా?"

"అరరె!! అలా ఎలా జరిగింది? నా తమ్ముడు అలాంటి వాడు కాదే! పైగా ఒకసారి మాట అన్నాడంటే, దానికి నూటికి నూరుశాతం కట్టుబడి ఉండే వ్యక్తిత్వం గలవాడు" అన్నాడు తెచ్చిపెట్టుకున్న ఆవేశంతో కృష్ణమూర్తి.

"అదిగో, అదే – మేమూ అనుకుంటున్నాం అంతటి సత్యహరిశ్చంద్రుడు, ఇలా ఎందుకు మారిపోయాడా అని" అన్నారు వాళ్ళు.

"మీరు చెప్పేవన్నీ నమ్మలేకుండా ఉన్నాను"

"మీరు నమ్మినా, నమ్మకపోయినా, జరిగింది మాత్రం వాస్తవం"

"నేను విషయం కనుక్కుంటాను. జరిగిందానికి విచారిస్తున్నాను. నా తమ్ముడికి బుద్ధి చెబుతాను" బతిమాలుతున్న ధోరణిలో అన్నాడు కృష్ణమూర్తి. "కృష్ణమూర్తిగారూ! ఇందులో మీరు కనుక్కునేది లేదు. అతనికి బుద్ధి చెప్పేది కాదు. అతను పెళ్ళి చేసుకోకుంటే విషం తాగి చనిపోతానంటోంది మా చెల్లెలు. అందుచేత ఎక్కువలో ఎక్కువ. వారం రోజుల్లో వాళ్ళ పెళ్ళి జరిగిపోవాలి. మా చెల్లెల్ని చంపుకోడానికి మేము సిద్ధంగాలేము."

"మీ తమ్ముణ్ణి పెళ్ళికి ఒప్పిస్తారో లేక బలవంతంగా మీరే పెళ్ళి చేస్తారో మాకు తెలీదు. మీ పెద్ద వయస్సుకి విలువ ఇవ్వాలి కాబట్టి ఇక్కడికి వచ్చాం. మీ దృష్టికి రాని విషయాలు మీ ముందు వుంచాం. లేకుంటే వాళ్ళిద్దరికి 'పెళ్ళి' ఎలా చేయాలో మాకు తెలీక కాదు!" అన్నాడు వసుంధర అన్నయ్య.

"మరో ముఖ్యమైన విషయం మూర్తిగారూ! మాకు డబ్బుకు లోటు లేదు. ఎంత ఖర్చు పెట్టయినా కొండమీది కోతిని క్రిందికి దింపగలం. అయితే మీరు తెలుసుకొనవలసిన విషయం ఏమిటంటే, చిన్నో, పెద్దో నేను చెప్పుకోను కాని, మాది మీ కులం కాదు, మీ మతం కాదు అలా అని కులాంతర వివాహం చేశామన్న గొప్పలు చెప్పుకునే ఉద్దేశం కూడా మాకు లేదు. మీ తమ్ముడు పొరపాటు పని చేశాడు కనుక మేము ఈ విధంగా చేయవలసి వస్తోంది. త్వరలో కనక మీరు ఖచ్చితమైన నిర్ణయం తీసుకోకపోతే, పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి" అని మరో మాట మాట్లాడకుండా, ఎదుటి వ్యక్తి మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వకుండా చరచరా బయటికి వెళ్ళిపోయారు.

ఆ.. నలుగురూ బయటికి వెళ్ళిపోయి, కనుమరుగయ్యేంత వరకు, అటువైపే చూస్తూ కూర్చుండిపోయాడు కృష్ణమూర్తి. అతనికి ఏమి చేయాలో తోచడం లేదు. తమ్ముడి విషయంలో తన అంచనా ఎందుకు తారుమారయిందో అర్థం కావడం లేదతనికి ఆలోచించి... ఆలోచించి... చివరికి అతనో నిర్ణయానికి వచ్చేశాడు. అదే.. అమలు చేయాలనుకున్నాడు కృష్ణమూర్తి.

***

తను చేసిన చిన్నపొరపాటు పనికి, ఇంతటి పెద్ద శిక్షపడుతుందని, డా॥ కామేశ్వరరావు కలలో కూడా అనుకోలేదు. అయితే, అతని దృష్టిలో అతి చిన్న పొరపాటే కావచ్చు గాని, అది వసుంధర జీవితానికి, ఆమె భవిష్యత్తుకు సంబంధించిన విషయం కదా!

అన్నయ్య మాటను కాదనలేక, విలన్ల రూపంలో ప్రతిక్షణం తన మనస్సులో ప్రత్యక్షమవుతున్న వసుంధర అన్నల భయాన్ని తట్టుకోలేక, వాళ్ళు విధించిన గడువుకు రెండు రోజుల ముందే కామేశ్వరరావు–వసుంధరల వివాహం, కృష్ణమూర్తి సమక్షంలో రిజిస్ట్రార్ ఆఫీసులో జరిగిపోయింది.

"బతుకు జీవుడా!" .అనుకున్నాడు కృష్ణమూర్తి.

"నాబతుకింతేనా!!" అనుకున్నాడు కామేశ్వరరావు.

కామేశ్వరరావు–వసుంధరలను భార్యాభర్తలుగా చూచిన వాళ్ళకి ఇది కలా? మాయా? అన్పించింది. ఎందరెందరో ఆడపిల్లలు తమ అందచందాలు ఆశగా చూపి అతణ్ణి పొందాలని ఆరాటపడితే, వాళ్ళందరిని కాదన్నందుకు, కసిరికొట్టినందుకు, వాళ్ళంతా తనను శపించి ఉంటారని, తనకు తగిన శాస్తే జరిగిందని, తనలో తాను కుమిలిపోయాడు కామేశ్వరరావు.

పెళ్ళిచేసుకున్నందుకు ఎట్లాగోలా సర్దుకుపోదాం అనుకున్న కామేశ్వరరావుకి అది సాధ్యం కాలేదు. సంవత్సరం దాటకముందే అతను ఎవరికీ కన్పించకుండా మాయమైపోయాడు. అన్నల్లో కలిసిపోయాడని కొందరు, సన్యాసుల్లో కలిసి పోయాడని మరికొందరు ఊహాగానాలు చేస్తున్నప్పటికీ, అసలు కామేశ్వరరావు బతికున్నాడా? లేదా? అన్నది ఇప్పటికీ ప్రశ్నార్థకమే!

***

నాడు సీత హోటల్‌కు ఆహ్వానించిన

(తరువాయి 17వ పేజీలో)

* పొత్తూరి రాజేంద్ర ప్రసాద్ వర్మ

సరిహద్దులు దాటిన ప్రేమ

ఆకాశం ప్రశాంతంగా ఉంది. వాతావరణం నిర్మలంగా ఉంది. సరుగుడు తోటల్లోంచి వస్తున్న గాలి వేణువు ఊదుతోంది. పచ్చని చెట్లతో ప్రకృతి ఆనంద పారవశ్యాన్ని కలిగిస్తోంది.

మక్బూల్ అహ్మద్ మనసు మాత్రం ఆందోళనగా ఉంది.

జేబులోనున్న తన కాబోయే భార్య కలర్ ఫోటోను తడుముకున్నాడు. చెప్పలేని పులకరింత ఒళ్ళంతా చల్లగా వ్యాపించింది.

అందమైన ఊహలు.... తన ప్రేయసి తహీరా హజూర్‌తో గడపాలనుకున్న అందమైన జీవితం ఒక్కసారి కళ్ళముందు సాక్షాత్కరించింది. కలిసి జీవించాలని, జీవితాంతం ఒకరికొకరు తోడు ఉండాలని చెప్పుకున్న ఊసులు చెవుల్లో గుసగుసలుగా గుర్తుకు వచ్చాయి.

అప్రయత్నంగా దుఃఖం తన్నుకు వచ్చింది.

గుండె గొంతులోంచి ఆవేదన ఎగిసిపడింది.

"ఎందుకిలా అయింది?" మనసులోనే తనని తాను ప్రశ్నించుకున్నాడు. సరిహద్దులు దాటిన ప్రేమకు హద్దులు... అడ్డుగోడలు ఏర్పడిన విషయం అహ్మద్ జీర్ణించుకోలేకపోయాడు.

ప్రకృతి అందాన్ని ఆస్వాదించలేకపోయాడు.

దూరంగా రోడ్డువార ఆపిన మోటారు బైక్ వైపు నడవడానికి అడుగులు ముందుకు వేశాడు. ఇంతలో జేబులో వున్న సెల్‌ఫోన్ మోగింది. ఎవరిదా అని చూస్తే 'అమర్ ఉజాలా' పత్రిక నుంచి, గురుదాస్‌పూర్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు... వార్త కవర్ చేయమని...' మక్బూల్‌కు ఆ ఫోన్ వినుగు కలిగించింది.

చేస్తున్న విలేకరి ఉద్యోగం మొదటిసారిగా అసంతృప్తిని కలిగించింది. 'ఎప్పుడూ స్వేచ్ఛ ఉండదు.. మనసు బాగోలేనప్పుడే కొంపలు మునిగే సంఘటనలు జరుగుతాయి" అనుకున్నాడు. ఆ వార్త వివరాలు తెలుసుకుని తను పని చేసే 'అమర్ ఉజాలా' పత్రిక్కి సకాలంలో పంపాలి.

నెమ్మదిగా బండివైపు కదిలాడు.

'ఏక్సిడెంటు వివరాలు... మృతుల పేర్లు తెలుసుకుని సకాలంలో పత్రిక్కి అందించాలి' అనుకుంటూ బైక్ స్టార్ట్ చేశాడు.

పెళ్ళి చేసుకున్న తర్వాత విలేకరి ఉద్యోగం నుంచి మార్పు కోరుకోవాలని అనుకున్నాడు. ఏ సబ్‌ఎడిటరో అయితే ఏ.సి.రూంలో కూర్చుని విలేకర్లు పంపే వార్తలకు మెరుగులు దిద్దవచ్చు' అనుకున్నాడు.

మనోఫలకం మీద నుంచి కాబోయే భార్య తహీరా హజూర్ క్రమక్రమంగా మాయమైపోయింది. మక్బూల్ అహ్మద్ మామూలు అయిపోయాడు.

* * *

పంజాబ్ రాష్ట్రంలో గురుదాస్‌పూర్ జిల్లాలో ఖాదియాన్ గ్రామానికి చెందిన మక్బూల్ అహ్మద్ సున్నిత హృదయుడు. కాలేజీ చదువు అయిన తర్వాత కవితలు, కథలు రాసుకుంటూ అల్లరి చిల్లరిగా తిరిగేవాడు.



రాయడంలో వున్న ఆసక్తి విలేకరిని చేసింది. ఆ ప్రాంతంలో హిందీ దినపత్రిక 'అమర్ ఉజాలా'లో విలేకరిగా చేరాడు. ప్రముఖుల్ని ఇంటర్వ్యూ చేయడం, ఆ ప్రాంతంలో జరిగే వింతలు, విశేషాలను వార్తా కథనాలుగా రాసి పత్రిక్కి పంపడం అతని వృత్తి.

ఆ సమయంలో వృత్తిలో భాగంగా పంజాబ్ వచ్చిన టూరిస్టుల గూర్చి వార్త రాయడానికి ఒక బృందాన్ని కలిసిన సమయంలో తహీరా హజూర్ పరిచయం అయ్యింది.

సన్నగా నాజూగ్గా పచ్చని ఛాయలో యాపిల్ పండులా వున్న హజూర్‌ను చూసి అహ్మద్ మనసు పారేసుకున్నాడు. ప్రేమిస్తే ఇటువంటి అమ్మాయినే ప్రేమించాలి. పెళ్ళి చేసుకుంటే ఈమెనే చేసుకోవాలి' అని మనసులో దృఢంగా నిశ్చయించుకున్నాడు.

'లవ్ ఎట్ ఫస్ట్ సైట్'లో ఆమంటే ఇష్టాన్ని అభిమానాన్ని పెంచేసుకున్నాడు. జర్నలిస్టుగా ఉన్న చొరవతో అడ్రసు, ఫోను నంబరు సంపాదించాడు. ఫోన్లతో ఆ తర్వాత ఆమె ప్రేమను కూడా సంపాదించాడు.

నెమ్మదిగా మాట్లాడటం... నమ్రతగా ప్రవర్తించడం... కలుపుగోలుతనం ఉట్టిపడే అహ్మద్ అంటే తహీర్‌కు కూడా ఇష్టం ఏర్పడిపోయింది.

పాకిస్తాన్‌లో ఫైసలాబాద్ నగరానికి చెందిన తహీరా హజూర్‌కు రెండు రోజులకొకసారైనా జర్నలిస్టు మిత్రుడితో మాట్లాడకపోతే ఏదోలా ఉండేది. మనసంతా చికాగ్గా ఏ పనీ చేయాలని అనిపించేది కాదు.

ఆ తర్వాత అదే ప్రేమ అని గుర్తించింది.

అప్పటికే అహ్మద్ ఆమె ప్రేమలో పీకల్లోతు కూరుకుపోయాడు.

* * *

ఇద్దరూ తమ ప్రేమ విషయాన్ని తమ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. స్వచ్ఛమైన వారి ప్రేమను అందరూ అంగీకరించారు.

2001 మార్చి నెలలో ఇరు కుటుంబీకుల మధ్య వివాహానికి సంబంధించి నిశ్చితార్థం జరిగింది. ఒకరంటే ఒకరు ఇష్టపడ్డ ఇద్దరికీ అదే సంవత్సరం డిసెంబర్‌లో వివాహం చేయాలని అందరూ అనుకున్నారు.

అన్నీ సక్రమంగా జరిగితే అది జీవితం కాదు.

2001 డిసెంబర్ 13న భారతదేశ పార్లమెంటుపై ఉగ్రవాదులు దాడి జరిపారు. దీంతో పాక్, భారత్ సంబంధాలు క్షీణించిపోయాయి. పాక్‌లో అమ్మాయి, భారత్‌లో అబ్బాయిల మధ్య హిమాలయాలంత అడ్డుగోడలు ఏర్పడ్డాయి. ఇరుదేశాల మధ్య విమాన, రోడ్డు ప్రయాణాలు రద్దయ్యాయి. కనీసం టెలిఫోన్ చేసుకోవడానికి కూడా వీలులేని ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఆ నెలాఖరులోగా జరగవలసిన ప్రేమికుల పెళ్ళి నిరవధికంగా వాయిదా పడింది.

అప్పటి నుంచి మక్బూల్ అహ్మద్ మనసు ఆందోళనతో నిండిపోయింది. వార్తలు రాయడంలో శ్రద్ధ తగ్గిపోయింది. అంతవరకూ ఉత్సాహంగా పరుగులు

పెట్టే అతని కాలానికి బ్రేకులు పడ్డాయి.

* * *

గురుదాస్‌పూర్ వద్ద యాక్సిడెంటులో భార్యాభర్తలు చనిపోయారు. వివరాలు సేకరించి అమర్ ఉజాలా పత్రిక్కి అందజేశాడు అహ్మద్.

మనసంతా బాధగా ఉంది.

హద్దులు గీసిన తన ప్రేమ సఫలం కావాలంటే ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళు పడుతుందో తెలియదు. తన కోసం ఏళ్ళ తరబడి ఎదురు చూసేలా తహీర్‌ను కష్టపెట్టడం తనకి నచ్చలేదు.

లండన్‌లో ఉన్న తహీర్ తల్లిదండ్రుల్ని సంప్రదించాడు. తమ 'పెళ్ళి రద్దు చేయాలని... పాక్‌లో మరో మంచి యువకుడితో తహీర్ హజూర్‌కు పెళ్ళి జరిపించమని' కోరాడు.

రెండు రోజుల తర్వాత అహ్మద్ సెల్‌ఫోన్‌కు రింగు వచ్చింది 'అహ్మద్‌ను తప్ప జీవితంలో మరెవర్నీ పెళ్ళి చేసుకోనని, ఎన్నాళ్ళయినా ఎదురు చూస్తానని తమ కుమార్తె భీష్మించిందని' తహీర్ తల్లిదండ్రులు చెప్పారు.

ఆ మాటలు విని అహ్మద్‌కు కన్నీళ్ళు వచ్చాయి.

తనకు లభించిన ప్రేమకు ఉప్పొంగిపోయాడు.

ఏమీ మాట్లాడలేకపోయాడు. అప్పుడు తహీర్ తండ్రి 'బాబూ! నువ్వంటే అమ్మాయి ఎంతో ఇష్టపడుతోంది. కలుసుకునే అవకాశం ఎప్పుడొస్తే అప్పుడే పెళ్ళి చేసుకో' అన్నాడు.

సెల్‌ఫోన్‌లో మౌనం ప్రయాణించింది.

అయితే అనుకోని అవకాశం రెండేళ్ళ తర్వాత దానంతట అదే వచ్చింది.

* * *

2003 అక్టోబర్ చివరి మాసం.

పాక్, భారత్‌ల మధ్య సంబంధాలు పునరుద్ధరించబడ్డాయి. ఢిల్లీ, లాహోర్‌ల మధ్య బస్సును పునరుద్ధరించారు. పాకిస్తాన్‌లో భారత రాయబార కార్యాలయం తహీర్ హజూర్‌కు వీసా మంజూరు చేసింది.

2003 నవంబర్ 9 ఆదివారం లాహోర్‌లో బస్సు బయలుదేరింది.

అందులో ప్రయాణించడానికి రెండు రోజుల నుంచి తహీర్ ఎదురు చూస్తోంది. తన కలల రాకుమారుడు. కలల్లోంచి జీవితంలోకి ప్రవేశించనున్న కాబోయే భర్తను కలుసుకుంటున్నందుకు మనసు ఉద్వేగంతో నిండిపోయింది.

ఎప్పుడు బస్సులో ప్రయాణించినా రోడ్డు పక్క వెనక్కి జారిపోయే చెట్లు, చేమలు కొండలు.. కోనలను తహీర్ అకస్మాత్తుగా చూసేది. రోడ్డు పక్క నిలుచునే పల్లె పడుచులకు చేతితో టాటా చెప్పేది.

అయితే లాహోర్‌లో బస్సు బయలుదేరినప్పటి నుంచి ఎప్పుడు ఢిల్లీ చేరుతామా అని ఎదురు చూపులతోనే గడిపింది. అక్కడక్కడ బస్సు ఆగినప్పుడు ఇంకా ఎంతదూరం... ఎంతకాలం అని ప్రయాణికుల్ని వాకబు చేసేది.

కొత్తగా కొన్న సెల్‌ఫోన్ నుంచి మక్బూల్ అహ్మద్‌కు ఎన్నో మాటల మందారాలను పంపేసింది. అటునుండి బస్సులోకి కబుర్ల ప్రవాహం దొర్లిపోయింది.

బస్సు న్యూఢిల్లీలో ఆగింది.

లాహోర్ నుండి వచ్చే ఆత్మీయుల కోసం ఎంతోమంది ఎదురు చూస్తున్నారు.

అద్దాల్లోంచి అహ్మద్‌ను చూసి తహీర్ చెయ్యి ఊపింది. ప్రతిగా నవ్వుతూ అతను స్వాగతం పలికాడు.

మూడేళ్ళ విరహానికి ప్రతీకగా ఇద్దరూ కలుసుకున్నారు. మనసు చెప్పలేని భావాలు.. నోరు విప్పలేని మాటలు.. కళ్ళ ద్వారా బైటికి వచ్చాయి. ఇద్దరి కళ్ళూ కబుర్లాడుకున్నాయి.

'తహీర్!' అహ్మద్ పిలుపు తహీర్‌కు మాత్రమే వినిపించింది. 'మక్బూల్!' ఈ పిలుపు అతని చెవులకు మాత్రమే తాకింది. వీరి ప్రేమ కథ తెలిసిన చాలా మంది ఆసక్తిగా చూస్తున్నారు.

తహీర్ నెమ్మదిగా నడుచుకుని అహ్మద్ కుటుంబ సభ్యుల వద్దకు వచ్చింది. అతను పూల దండను ఆమె మెడలో వేసి భారతదేశ జాతీయ పతాకాన్ని చేతిలో పెట్టాడు. దగ్గరకు తీసుకుని భుజం మీద చేయి వేశాడు.

తన జీవితానికి భరోసా దొరికినంత సంతృప్తి కలిగింది. ఒళ్ళంతా పులకరించింది.

"చాలాకాలం నిరీక్షించాను... దూరంగా నిన్ను తలచుకుని నీ ఊహలతో నీ కోసం నిరీక్షించడం చాలా బాధాకరం... నిన్ను కలుసుకుంటానని, నీతో సహజీవనం చేస్తానని నా మనసు చెబుతూనే ఉంది. నా కలలు పండే రోజు వస్తుందని నాకు బాగా తెలుసు..." ఆనందోద్వేగాలతో తహీర్ ఒక్కొక్కమాట చెప్పింది. అలా చెబుతున్నప్పుడు ఆమె పెదవులు నెమ్మదిగా అదిరాయి. మాటలు తడబడ్డాయి. కళ్ళు కన్నీళ్ళను ఒలికించాయి.

ఆమెను చూస్తుండగానే అహ్మద్ కళ్ళల్లో కూడా నీళ్ళు నిండిపోయాయి.

* * *

భారత పార్లమెంటుపై దాడి అనంతరం మొట్టమొదట పాక్ యువతికి భారత్ యువకునితో వివాహానికి జారీ అయిన మొదటి వీసా. 2003 నవంబర్ 7న జరగవలసిన వీరి వివాహం రంజాన్ మాసం కావడంతో వాయిదా పడింది. ప్రేమికులకు సంబంధించి ఇరు దేశాలకు చెందిన బంధువర్గం కదిలి వచ్చారు. సరిహద్దులు లేని వారి ప్రేమ ఇరుదేశాల తగాదాల అడ్డుగోడలు కాలేదు.

2003 నవంబర్ 30న తహీర్ హజూర్, మక్బూల్ అహ్మద్‌ల వివాహం ఆనందోత్సాహాలతో జరిగింది. ●

(15వ పేజీ తరువాయి)

జీవితం

విషయం, ఆ తర్వాత ఎన్నో రోజులు సరదా కబుర్లతో గంటల కొద్దీ గడిపిన మధుర క్షణాలు కాలగమనంలో మా ఇద్దరి స్నేహం, ప్రేమగా మారడం ప్రేమ పెళ్ళిగా మారడం ఇవన్నీ గుర్తొచ్చి–

"సీతా! నువ్వెంత మంచిదానివో!!" అన్నాను గుమ్మంలో అడుగు పెడ్తూనే.

అప్పుడే స్నానం చేసి అందంగా తయారైన సీత ఎదురు వస్తూ–

"ఏమిటి శ్రీవారికి హైదరాబాద్ వెళ్ళగానే, ఏదోగాలి సోకినట్లుందే!' అంది నవ్వుతూ నా చేతిలో బ్రీఫ్‌కేస్ తీసుకొని ముందుకు నడవబోయింది.

"అది కాదోయ్, మన ప్రేమ ఎంత పవిత్రమయిందో తెలుసా! నిజంగా నేను ఎంతో అదృష్టవంతుణ్ణి సుమా!! లేకుంటే నీలాంటి భార్య నాకు దొరకడం...." అంటూ ఇంకా ఏదో అనబోతుండగా

"బాబోయ్!! నిజంగానే మీకు దెయ్యం పట్టినట్లుంది. దిష్టి తీస్తానుండండి" అంటూ వంటగదిలోకి పరుగు తీసింది సీత

"అది కాదోయ్, నేనూ వస్తున్నానుండు..." అంటూ కామేశ్వరరావు వసుంధరల కథ చెప్పడానికి నేను కూడా వంటగదిలోకి పరుగు పెట్టాను.

వంటగదిలో సీత కాఫీ కలుపుతుంటే చెప్పదలచుకున్న విషయం టీవీ సీరియల్ మాదిరిగా, సన్నివేశ భరితంగా చెప్పేశాను సీతకి. అది చెబితేగాని, నా హృదయ భారం తగ్గలేదు.

"నిజం సుమండీ! మీరన్నట్లు మనది అక్షరాల నిజమైన ప్రేమండీ!! మన ప్రేమలో ఆత్మీయత, అనురాగాలు తప్ప, మోసాలు, బెదిరింపులు లేవు కదా!" అంది గోముగా సీత, మెల్లగా నా చొక్కా బొత్తాములు విప్పుతూ.

"ఎందుకోనోయ్, అప్పుడు నిన్ను చూడగానే, అమాంతంగా ఎత్తుకెళ్ళి, గుళ్ళో తాళి కట్టేయాలన్పించింది నాకు. ఇది నిజం సుమా!" అన్నాను నవ్వుతూ.

"ఆహా!! అలాగా! మరి అప్పుడు ఏమీ తెలీని పసివాడిలా, నోట్లో వేలు పెడితే కొరకలేరేమో అన్నట్లుగా.. దొంగా... అంతా నటన కదూ... అబ్బ!! మీరు..." అంటూ అల్లరిగా, నా నెత్తి మీద జుత్తు చెల్లాచెదురు చేసేసింది సీత.

"ఔను కదూ! అప్పుడు నిజంగానే నోట్లో వేలు పెడితే కొరకలేని వాణ్ణోయ్!! ఇప్పుడు చూడుమరి ఎట్లా కొరుకుతానో..." అంటూ సీత నున్నని బుగ్గను అందుకోబోయాను.

"ఛీ...! పొండి బాబూ!! అక్కడ పిల్లలు ఉన్నారు. మీకు దేనికీ వేళాపాళా ఉండదు. ముందుస్నానం చేసి రండి మీకు మంచి విషయం ఒకటి చెబుతాను" అంటూ టవల్ అందించి నన్ను బలవంతంగా బాత్‌రూమ్‌లోని తోసినంత పని చేసింది సీత.

"నిజంగా నేను ఎంత అదృష్టవంతురాలిని. ఇంతమంచి భర్త దొరకడం నా పూర్వజన్మ సుకృతం" అని మనస్సులో అనుకొని, మంగళసూత్రాలు ఓ మారు బయటికి తీసి కళ్ళకు అద్దుకుంది. ఇవన్నీ నేను గమనిస్తున్న విషయం ఆమెకు తెలీదు. ●

పెళ్ళి చూపుల్లో ఆడపిల్ల...

గత వారం–

పెళ్ళి చూపుల తతంగంలో

అబ్బాయిల తంతు గురించి రాసేను!

వాళ్ళ వింతపోకడలూ, ఆడపిల్ల అంతరంగాన్ని పట్టించుకోని వాళ్ళ కుసంస్కారం గురించి కూడా రాసేను!

అంతమాత్రాన అబ్బాయిలంతా రవుడీలని చెప్పడం నా ఉద్దేశం కానే కాదు. కొందరు బుద్ధిమంతులు కూడా వుంటారు!

వాళ్ళకి చేతులు రెండూ జోడిస్తాను. వదిలేయండి!

పిల్లను చూసేందుకు వెళ్ళే ముందు – మగపెళ్ళివారు అద్దెకారు కావాలంటారు. అల్లాగే అంటాడు మధ్యవర్తి!

కారుకి బాడుగ ఎవరిస్తారని అడుగుతారు!

ఆ విషయం నాకొదిలేయండని మధ్యవర్తి హామీ ఇస్తాడు!

అప్పుడు మగపెళ్ళి వారు అద్దెకార్లో ఠీవిగా కూచుంటారు. ఆ కారు ఆడపెళ్ళి వారింటి ముందు ఆగుతుంది!

కార్లోంచి దిగిన పెళ్ళి కొడుకు సూటూబూటూలో ఖరీదుగా వుంటాడు. కారు మాదిరి – అతని వంటిమీద దుస్తులు అద్దె బ్రాండో, సొంతమో ఆడపెళ్ళి వారు అడగలేరు! అందుకు రూలు ఒప్పుకోదు!

కుర్రాడు సుమారుగా వుంటే సరిపెట్టుకుంటారు!

షోగ్గా వుంటే అమ్మాయికి తగిన జోడనుకుంటారు!

మగపెళ్ళి వారికి కాఫీ టిఫిన్ల సత్కారాలతో ఆడపెళ్ళి వారు అలిసిపోతారు. అలిసిపోతూనే మర్యాదలు నవ్యంగా జరుగుతున్నాయో లేదోనని ఆందోళన పడతారు!

పెళ్ళికొడుకు అసహనంగా వాచీ చూసుకుంటాడు!

అతని వరస గమనించిన మధ్యవర్తి – పిల్లను తీసుకురండని ఆర్డరువేస్తాడు!

గదిలో–

పెళ్ళికూతుర్ని ముస్తాబు చేస్తుంటారు పేరంటాళ్ళు. ఆ పిల్లకి అదే మొదటి పెళ్ళి చూపులైతే – ఏమి జరుగునో అని ఆందోళన పడుతుంది! గతంలో రెండు మూడు చేదు అనుభవాలు పెట్టుబడిగా వుంటే ఈ సంబంధమైనా 'సెటిల్' చేసి పుణ్యం కట్టుకోమని ఇలవేలుపుని వేడుకుంటుంది!

పేరంటాళ్ళు మోసుకొచ్చిన వార్తలు శ్రద్ధగా వింటుంది!

అబ్బాయి అందగాడేనని వాళ్ళు చెప్పుకుంటుంటే విని సంతోషిస్తుంది. ఫర్లేదని సర్టిఫికెటిస్తే కొంచెం ఇబ్బంది పడుతుంది!

ఎట్టి పరిస్థితిలోనూ – తల్లితండ్రులకు బరువుగా ఇంటో పడి వుండటానికి మాత్రం ఆమె మనసు అంగీకరించదు!

అమ్మాయిని తీసుకురండని మధ్యవర్తి హాల్లోంచి మళ్ళా అరుస్తాడు. అతని అరుపులకు పెళ్ళి కూతురు ఖంగారు పడుతుంది!

ఆలస్యమైతే అతగాడు ఏమనుకుంటాడోనన్న ఆందోళన ఆ పిల్లను కలవరపరుస్తూ వుంటుంది. చేసిన ముస్తాబు చాల్లే అని పేరంటాళ్ళతో చెప్పాలని వున్నా చెప్పలేదు!

పిల్లను తీసుకొస్తారు. పెళ్ళికొడుకు ముందు కూచోబెడతారు. మగపెళ్ళి వారు అమ్మాయిని నఖశిఖ పర్యంతం పరీక్షిస్తారు. ఆ పని పూర్తయిన తర్వాత – మాటతీరు భేషుగ్గా వుందో లేదోనని – ఏం చదివేరని అడుగుతారు. వంటా వార్పూ వచ్చా అని ప్రశ్నిస్తారు!

లేచి నుంచోమంటారు. అటునడిచి వచ్చి కూచోమంటారు. తమ తెలివి తేటలన్నీ ప్రయోగించి – పిల్లమాటతీరూ నడకా ఎట్లా వున్నాయో తెలుసుకుంటారు!

అంతవరకు సైలెంటుగా వున్న పెళ్ళికొడుకుని – అమ్మాయితో ఏవైనా మాటాడమని మగపెళ్ళివారు రెచ్చగొడతారు. అతను మీ పేరేంటని అమ్మాయిని అడుగుతాడు. ఏ కాలేజీలో చదివేరని ఆరాతీస్తాడు. ఏ సబ్జెక్టులో ఎన్ని మార్కులు వచ్చేయో అడిగి తెలుసుకుంటాడు!

అబ్బాయి అమ్మాయితో మాటాడుతుండగా – కట్నకానుకల గురించి పెళ్ళి కూతురి తల్లి పెళ్ళికొడుకు తల్లిని అడుగుతుంది – ఎంతలో వున్నారని!

రేటు కచ్చితంగా చెప్పకపోయినా – బంటుమిల్లి వారు 'ఇంత' ఇస్తామన్నారనీ, గుడ్లవల్లేరు వారు 'అంత' ఇస్తామన్నారనీ వార్తలు చదువుతుంది పెళ్ళికొడుకు తల్లి!

ఇప్పుడు మేమెంత ఇవ్వాలో సెలవివ్వండని పెళ్ళికూతురి తండ్రి కలగజేసుకుంటాడు. ఆ వివరాలు మా ఇంటికి వెళ్ళి ఫోను చేస్తామంటాడు పెళ్ళికొడుకు తండ్రి!

పిల్ల నచ్చిందో లేదో వాళ్ళు చెప్పరు. వీళ్ళు అడగరు. అవన్నీ ఫోను ద్వారా మాటాడుకుందామని చెప్పి సెలవు తీసుకుంటారు!

ఇదీ పాతరోజుల నాటి పెళ్లిచూపుల తతంగం!

ఇప్పటిగ్గూడా కొన్ని ఇళ్ళల్లో ఈ తంతు అదే విధంగా అఘోరిస్తోంది! అమ్మాయి అంతరంగం ఏమిటో వాళ్ళూ అడగరు. వీళ్ళూ పట్టించుకోరు!

పెళ్ళివారు వెళ్ళిపోయిం తర్వాత –

అమ్మాయికి – ఎంత వద్దనుకున్నా – పగటికలలు ఎక్కువవుతాయి. వచ్చిన వారు నచ్చకపోతే పీడకలలు తగులుకుంటాయి! నచ్చితే మాత్రం – అన్నీ బంగారు కలలే!

కలలే కలలు!

ఆ కలల్లో అతని స్కూటరెక్కి కూచుంటుంది! ఆ కలల్లో అతన్ని ముస్తాబు చేసి మురిసిపోతూ వుంటుంది! ఆ కలల్లో అతన్తో పాటు బృందావనంలో విహరిస్తుంది! ఆ కలల్లో అతన్తోపాటు ఊటీలో వేసవి విడిది కూడా చేస్తుంది!

అంచేత –

తనకి నచ్చిన వరుడితో పెళ్ళవుతే ఆ పిల్ల అదృష్టం పండుతుంది!

కాకపోతే –

మనసులో ముద్రపడిన ఆ బొమ్మ చెరిగిపోతుంది!

ఈ విధంగా –

ఆ పిల్ల ఎన్ని స్కూటర్లెక్కి కూచోవాలో... ఎందర్ని ముస్తాబు చేసి మురిసిపోవాలో... ఎన్నిసార్లు ఊటీ బృందావనాలు ఎవరెవరితో విహార యాత్రలు చేయాలోగాని – ఆ పిల్లకు పెళ్ళయ్యేంతవరకు ఈ తమాషా ఆ విధంగా సాగవలసిందే!

పెళ్లి చూపుల్లో–

ఆడపిల్ల ఆత్మకథ ఇల్లాగే వుంటుంది!

(అది ఒక విశాలమైన మెడికల్ కాలేజీ హాస్పిటల్ వరండా - లోపల హాలులో కొందరు పేషంట్లు మూలుగుతున్నారు. పచ్చబాబు పొగాకుచుట్ట వెలిగించి దర్జాగా గేటుపక్క చెట్టుకింద ఆసనంలో ఆసీనుడైనాడు. పక్కనే బామ్మర్ది సోమయ్య విషయం అర్థంగాకున్నా చొంగలు కారుస్తూ కాలు కాలిన పిల్లిలా తారట్లాడుతున్నాడు)

"రహస్య ఎజెండా - జి.వో 90"

బా ! : బామ్మర్దీ ... ఇది ఆసుపత్రి -మెడికల్ కాలేజ్ ఆసుపత్రి - కాలేజి ముందే... మరినేను చెప్పిన వాళ్ళందరినీ పిలుచుకు వచ్చావా?

సో ! : అందర్నీ తోలుకొచ్చిన - మనూరు ఆరెంపీ డాక్టర్లని.. డిగ్రీ చదివె పోరగాండ్లని కూడ రోజు కూలిస్తనని పట్టుకొచ్చినగాదు.

బా ! : ఓర్నీ.. మరి వాళ్లందరికి డాక్టరు డ్రస్సులు తొడిగిపించినవుగద !

సో : ఆ c స్టోరు రూముల నుండి తెస్తిని - ఇస్తిని- సిస్టరమ్మల వేషాలకోసం మనూరి అయిదారుగురు డ్వాక్రా మహిళలు... మన జాతే.. వాండ్లను కూడా పిలిపించి తెల్లచీరలు జాకెట్లు తొడిగిపిస్తిని ! (దిలాసాగా)

బా : అది సరేరా... మరి వాళ్ళేం చెయ్యాల్లో ఇవరంగ చెప్పినావుర... ఒకటి చెయ్యబోయి ఒకటి చేస్తే మన మెడకు వుచ్చు చుట్టుకుంటది! (గాబరాగా)

సో - అంటే ! (తెల్లబోయాడు)

బా : (మండిపడి) అంటే - పేషంట్లకు సూదులు గుచ్చుడు.. గా ఒక్కపని సరిగ్గా చేస్తేచాలు.. సరయితే గవి సరిగ్గా గుచ్చకపోయినా పర్వాలేదుగానీ... ఆస్టెతస్కోపు సరిగ్గా చెవులల్లబెట్టుకుని... పరీక్షలు చేసినట్లు అటు ఇటుచూసి కండ్లు మిటకరించి తెల్లకాగితం మీద ఏవో నాలుగు బరబర గీకి పారనూకితే చాలు... గంతే.. గప్‌చిప్!

సో : (మీసంమెలేసి) బావోయ్... నా సంగతి నీకు తెలవదు.

బా - (తెల్లబోయి) తెలిసెడిది ఏందిరా?

సో - నీకు తెలవదంటే తెలవదు - మన గూడిపోల్లందరిని మందకు మంద తోలుకొచ్చినగాదు!

బా : (దద్దరిల్లి) గూడె పోల్లెందుకురా.. శనిపీనగా మందేందిరా.. నీ బొంద!

సో: (చిటికేసి) అదెబావా.. దారినపోయే దానయ్యలను డాక్టర్లుగ పెడితిమి - వంటింటోళ్ళను సిస్టరమ్మల వేషం గట్టించి నిలబెడితిమి - అంతటిలోనే అయితే అంత మజారాదు. లేనిపోని గుంట చిక్కులెందుకని.. నిజం పేషంట్లే.. రోగులే మన ఆస్పత్రిలోగాని వుంటే వాళ్ళను చూడంగనే ఎక్కడివాళ్ళక్కాడ గుండాగి చస్తారని ఒక ఆలోచన చేసిన

బా - (ఆత్రంగా) ఆలోచన.. నువ్వు.. ఏందిర ప్రళయం.

సో : అదే వినుమరి... పేషంట్లుకూడా డూప్లికేటయితే ఏ పీకులాట వుండదు. కిరాయికి మాట్లాడి మన గూడెంనుండి గుంపుతోలుకొచ్చిన - బెడ్డుమీద సుబ్బరంగా మూలుక్కుంట పడుంటరు. డాక్టర్లు నకిలీ.. పేషంటునకిలీ... ఇంగ చూసుకో నాదెబ్బ...

బా: శబ్బాస్ బామ్మర్దీ ... నీ క్కూడా బుర్ర బ్రమ్మాండంగా వుందిగానీ.. జాగ్రత్త.. చెకింగువాళ్ళు వచ్చిపోయిందనక జాగ్రర్త.. మరి అందరికీ పెన్సీలిను ఇంజక్షన్లు పొడిచినట్లు చెయ్యమను.

సో : (గుండెబాదుకుని) నేను డిస్టిలు వాటరు మందు లగాయించి గుచ్చమని చెప్పిన- ఎటు పోయి ఎటువచ్చినా అంతా సేపుగదా !

బా : వామ్మో... వామ్మో... అరె బామ్మర్దీ... నువు ఈ వూరికి సరిపోవుర.. నీ బుర్ర వజ్రాలపర్ర - ఈ మండలానికి ఆనదు - నువు నా అసిస్టెంటు - పి.ఏ.గా పనికిరావురా.

సో : (ఆవేదనగా) బావా!

బా : నువు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రివి కావాల్రా - అబ్బో.. ఇన్ని తెలివితేటలు యాడ్నుంచి వచ్చినయిర!

సో : సరెగానిబావా.. మరి ఈ డ్రామా ఇంకెనాళ్ళు.. జరనాకు మతలబు.. అసలెందుకో...

బా: అదా ... మన మెడికల్ కాలేజీ సంబంధించిన టీచింగు ఆసుపత్రిగద.. అన్నీ సరిగ్గా వున్నాయో లేదోనని ఢిల్లీ నుండి చెకింగుకు వస్తరు - వాళ్ళను పట్టేది పడతంగానీ.. ఇటు డాక్టర్లు.. అటు పేషంట్లు నెంబరుకు - కంటికి కనపడాలెగదర ! మన కాలేజీలో అందరు బాగా చదువుకున్న ప్రొపెసర్లు టీచింగు చేసి వెలగబెడ్తున్నారని వాండ్లు నమ్మినట్లు నమ్మించడానికి నాటకం.

సో : (మూర్ఛవచ్చినవాడిలా) హో బావా... బావా.. (మొదటి సీను అట్లా ఆగిపోయింది - రెండవ సీనులో అంతా మొదటిలాగానే వుండును- అయితే అది గవర్నమెంటు హాస్పిటల్ - నిజమైన డాక్టర్లు అటునిటు తిరుగుదురు - నిజమైన పేషంట్లుకూడా వచ్చుచున్నారు. పచ్చబాబు దరిగా కూర్చుని వుండును - సోమయ్య వూరికే హడావుడి పడుచుండును. పచ్చబాబు ముందు స్టూలు - దానిమీద ఒక ఖజానా పెట్టి వుండును)

బా : ఎవరయ్యా అక్కడ - ఒక్కతీరున దగ్గేది - నెమ్మది - గట్టిగా దగ్గితే మరో పది రూపాయల ఫీజు కట్టాలె!

పేషంటు ప్రవేశం : - అయ్యా ... వారంలోజులనుండి జరం... డాక్టరెక్కడ.

బా ! : నువ్వా పకీరూ... రా... రా... ముందు పదిరూపాయలు కట్టు -తర్వాత నీకు రక్తపరీక్ష మూత్రం టెస్టు.. తలకాయస్కానింగూ... అబ్బో వాటికన్నిటికీ వేరు వేరు ఫీజులు కడ్తువుగాని.

పే : - (భయంగా) ఫీజులా.. కట్టాల్నా.. టెస్టులా.. ఇది గవర్మెంటు దర్మాసుపత్రిగాదూ!

బా : ఇది గవర్మెంటుదే.. ధర్మాసుపత్రి మాత్రంకాదు - నువు కట్టేవి ఫీజులు కాదు - యూజర్ ఛార్జీలు.. కట్టు, అదుగో వాడు మల్లీ పెద్దగా దగ్గుతున్నాడు - సోమయ్య బామ్మర్దీ... ఆ బద్మాష్‌గాడి దగ్గర్నుండి దగ్గినందుకు పది రూపాయలు చార్జీ వసూలు చెయ్!

సో : ఒక్క దెబ్బకు చెయ్యనూ.. (వడిగా పక్కకు పోయాడు)

పే : వావ్మో.. వాయ్యో.. పాణం పోయేటట్లుంది.

బా : ప్రాణంపోతే నీకే ఇబ్బంది. ఒక్కసారే వెయ్యిరూపాయలు కట్టాలె.

పే : వామ్మో... (పారిపోయాడు - ఒక కుర్ర డాక్టరు హడావుడిగా వచ్చాడు)

బా : ఏం డాక్టరూ తమ రెటు?

డా: అవతల పేషంటు పొట్టకోశాను - కుట్లింకా వేయలేదు - నేను కాంట్రాక్టు - రోజువారీ డాక్టర్ని-టైమయింది. మరో కాంట్రాక్టు డాక్టరువచ్చి నాక కుట్లు వేయించండి.

బా : ఓర్నీ ... ఓ అయిదు రూపాయలిస్తాగానీ నాలుగు కుట్లేసిపో.. కుట్లేసినంక గాని వాడుచస్తే నాకు వెయ్యి రూపాయలు కడతాడు.

డా : నన్ను కంట్రాక్టుడాక్టరుగ పెట్టింది మీరు - యూజర్ ఛార్జీలు వసూలు చేసేదిమీరు. అయినా కుట్టడానికి సూదిదారం కూడా లేవు.

బా : (అరిచాడు) వాడ్నే తెచ్చుకోమంటే పోలే - ఇపుడుదారం ఎవడు తేవాలె ! సోమయ్య - ఈ ఆసుపత్రి కంట్రాక్టు పట్టిందగ్గర్నుండీ సూదులూ - దారాలు తేలేకపోతున్నా - వాండ్లనే తెచ్చుకోమను - ఎవడి మందులు ... బెడ్డూ.. మంచం.. ఎవడి కత్తులు ... కత్తెర్లు... రోగాలు వాడే... వాడే... (తర్వాత పచ్చబాబు విలవిల్లాడుతూ విరుచుకుపడ్డాడు - సోమయ్య హా హా కారాలు చేశాడు)

సో : ఏంది డాక్టరూ.. బావకేమయింది? వామ్మో అక్కో - నీ పుస్తెదారం పుటుక్కు..

డా : (పరీక్షించాడు) ప్రమాదంలేదు - ఇది ప్రపంచబ్యాంకు పారడీ - యూజర్ ఛార్జీల గారడీ - అర్జంటుగా అమెరికా తీసకపోతే...

సో : హో... హో... (మూర్ఛపోవును) ●

పుస్తక పరిచయం — ✻ కె.పి.అశోక్ కుమార్

ఆలోచింప చేసే రామయ్య పాఠాలు

తెలుగునాట ఐఐటీ విద్యకు ప్రతి రూపమై తన ఇంటి పేరునే ఐఐటీగా మార్చుకున్న విద్యావేత్త చుక్కా రామయ్య. విద్యారంగంలో జీవితాన్ని పండించిన ఈయన ఈ విషయానికి సంబంధించి పండితుడు. కాబట్టే ప్రభుత్వాలు ఉన్నత, సాంకేతిక విద్యకు సంబంధించిన విధానాల, కార్యక్రమాల రూపకల్పనలో ఆయన మాటకు అత్యంత విలువనిస్తాయి.

పాలసీల గురించి కాక ప్రజల గురించి ఆలోచించే రామయ్య గారు ఇటీవల విద్యారంగంపై ఒక పుస్తకాన్ని వెలువరించారు. విద్యావేత్తలను ఆలోచింప జేసి, ప్రజల పక్షాన పనిచేయించే వ్యాసాలతో కూడిన సంకలనమిది.

మన విద్యావ్యవస్థ గురించి మాట్లాడే మేధావులంతా పట్టణ ప్రాంతానికి చెందిన వారే. కాన్వెంట్ స్కూళ్ళలో చదివి, విదేశాల్లో శిక్షణ పొంది, ఉన్నత స్థానాలలో కూచుని మాట్లాడే చాలామందికి గ్రామీణ వ్యవస్థ గురించి సరిగా తెలియక, ప్రజల అవసరాలను గుర్తించలేరు. సంస్కరణల పేరిట విద్యావ్యవస్థను కార్పొరేట్ సంస్థలకు అప్పగించి సామాన్యులు చదువుకునే అవకాశం లేకుండా చేస్తూ, ఒకరో ఇద్దరో చదువుకున్నా వారిని నిరుద్యోగులుగా తయారు చేసే విధానాల ద్వారా సంపూర్ణ అక్షరాస్యతను ఎలా సాధిస్తారో అర్థం కాని పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తగ్గట్టు ప్రపంచీకరణ పేరిట 'అందరికీ విద్య' కాస్తా 'కొందరికే విద్య'గా తయారయింది.

ఇలాంటి అయోమయ పరిస్థితుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థను ప్రక్షాళన గావించుకునే విధంగా రూపొందించినవే ఈ 'రామయ్య పాఠాలు'. ఐఐటీ సీట్లకై శిక్షణనిచ్చే చుక్కా రామయ్య గారు మాతృభాషలోనే ప్రాథమిక విద్య ఆవశ్యకతను వెల్లడించడం చాలా మందికి ఆశ్చర్యమనిపించినా, అందులోని నిజాన్ని ఎవరైనా గుర్తించక తప్పదు. కొన్ని వర్గాల వారికి ప్రత్యేక స్కూళ్ళే ప్రత్యామ్నాయం అనీ, పాఠశాల విద్య కార్పొరేట్ విద్యగా మారకూడదనుకుంటే ప్రాథమిక విద్య ప్రమాణాలను పెంపొందించుకోవాలంటారు. యూనివర్సిటీల సేవలనుపయోగించుకుని, స్థానిక భాగస్వామ్యాన్ని కలగలుపుకొని సంపూర్ణ అక్షరాస్యతకు పాటుపడాలని ఉద్బోధిస్తారు. మధ్యాహ్న భోజన పథకాల లాంటివి గిరిజన, నిరుపేద గ్రామీణ ప్రాంతాల్లో అక్షరాస్యతకు తోడ్పడుతుందని చెబుతారు. పాఠ్యాంశాల రూపకల్పనలో వికేంద్రీకరణ కావాలంటూనే వాటికి మతం రంగు పులమడాన్ని నిరసిస్తూనే, సాంస్కృతిక ఏకీకరణ కోసం చదువును సంస్కరించాలంటారు. పరీక్షల విధానం సంస్కరించాలంటే ముందు సంస్కరణలు... తర్వాతే పుస్తకాలు చూసి పరీక్షలు అంటారు.



రామయ్య పాఠాలు
చుక్కారామయ్య,
సంకలనకర్త : జూలూరు గౌరీశంకర్,
వెల : రు.75.
పేజీలు : 165
ప్రతులకు : స్పృహ సాహితీ సంస్థ, కోదాడ.

పిల్లల్ని దండిస్తే కానీ చదువురాదనే భావనను కలిగి ఉండడాన్ని మూఢాభిప్రాయంగా ప్రకటిస్తూ బెత్తంతో కాదు ప్రేమగా చదువును నేర్పించాలని టీచర్లకు చెబుతారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు ప్రమాణాలు పెంచుకోవాలని వారికి చెబుతూనే, వారికి పునశ్చరణ తరగతులను నిర్వహించాలని ప్రభుత్వాలకు సూచించారు. గురు, శిష్య సంబంధాలు బాగుంటేనే విద్యావ్యాప్తి జరుగుతుందని హితవు చెబుతారు.

ప్రభుత్వ ఇంటర్ కాలేజీల్లో మౌలిక వసతులు కొరవడటం మూలానే ప్రమాణాలు తగ్గిపోయి, కార్పొరేట్ కాలేజీల 'పంట' పండిస్తున్నాయని చెబుతూ బోర్డును సంస్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. ఎంసెట్ వ్యవస్థను సంస్కరించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతారు. ఇది ప్రజలకు, ప్రభుత్వాలకు అవసరమంటారు.

ధనిక వర్గాల విద్యగా ఉన్నత విద్య మారకూడదంటారు. ఉన్నత విద్యకు సబ్సిడీలను అందజేయాలంటారు. సైన్స్‌పై పెట్టే డబ్బు ఖర్చు కాదు అదొక పెట్టుబడి, ప్రామాణిక పుస్తకాల ప్రచురణకు అకాడమీ కృషి చేయాలంటూ ప్రభుత్వం చేయాల్సిన పనులను కూడా సూచిస్తారు. సమాజంలో మానవత విలువల వికాసానికి, అభివృద్ధికి విద్య సాధనం కావాలే తప్ప, విద్య పరమార్థం వ్యాపారం కాకూడదని ఆశిస్తారు. విద్యను ప్రజలకందుబాటులో ఉంచి వారిలో చైతన్యం కలిగించి పురోభివృద్ధిలో భాగస్వాములను చేయాలని వాంఛించే రామయ్య మాస్టారు పుస్తకంలో చర్చించిన ప్రతి అంశం, ప్రతి సూచన ఆచరణీయం. ●

స్వీకారం



ఆవిష్కరణ దర్శిని
రచన : ఇ.ఎ.బకష్, వెల : రు.18/-;
ప్రతులకు : శ్రీమతి గోహర్ తాజ్, డోర్ నెం.7/28, జోకుపాలెం వీధి, కదిరి, అనంతపురం జిల్లా

వొడ్నాల సూర్య కవితలు
రచన : శ్రీమతి వొడ్నాల సూర్య, వెల : రు.50/-;
ప్రతులకు : విశాల సాహిత్య అకాడమీ, 2-2-186/53/5, రామకృష్ణ నగర్, బాగ్అంబర్‌పేట్, హైదరాబాద్.



సుమం (అనాథల ఆత్మఘోషకు ప్రతిరూపం)
రచన : జె.శ్రావణ్, వెల : రు.25/-; ప్రతులకు : జె.శ్రావణ్ కుమార్, హెచ్.నెం.2-3-2, మల్లావారి స్ట్రీట్, పొన్నూరు, గుంటూరు జిల్లా; విశాలాంధ్ర, ప్రజాశక్తి అన్ని బ్రాంచీలు

భద్రాద్రిరాముడు కొలువుదీరిన ఖమ్మం జిల్లా

గోదావరి పడవ ప్రయాణం



పర్ణశాల

ఖమ్మం జిల్లా అనగానే భద్రాద్రి రాముడు, అరణ్యవాసంలో సీతారాములు నివసించినదిగా చెప్పే పర్ణశాల గుర్తొస్తుంది. ఇంకా దట్టమైన దండకారణ్యం, గోదావరి గలగలలు, కిన్నెరసాని నడకలు, అనేక చారిత్రిక అవశేషాలు, ఎన్నో ఆలయాలు ఇవన్నీ కలిపి ఖమ్మం జిల్లా పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.

భద్రాచలం

ఖమ్మం పట్టణానికి 120 కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంది. గోదావరి ఒడ్డున గల ఈ సీతారాముల ఆలయం గురించి తెలుగువారికి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏటా శ్రీరామనవమి రోజున భారీఎత్తున ఉత్సవాలు జరుగుతాయి. భద్రుడు అనేపేరుగల పర్వతంపై శ్రీరాముడు వెలియడంవల్లనే ఇక్కడి రాముడిని రామభద్రుడంటారని ప్రతీతి. ఈ పేరుమీదనే ఈ వూరికి భద్రాచలం అనే పేరువచ్చింది.

పర్ణశాల

శ్రీరాముడు తన పధ్నాలుగేళ్ళ అరణ్యవాసాన్ని ఇక్కడే గడిపాడని అంటారు. భద్రాచలానికి 36 కిలోమీటర్ల దూరంలో గల పర్ణశాల దండకారణ్యంలో గోదావరి ఒడ్డున ఉంది. బంగారు లేడి రూపంలో వచ్చిన మారీచుడు అనే రాక్షసుడ్ని రాముడు ఇక్కడే సంహరించాడని, రావణాసురుడు సీతను ఇక్కడి నుండే అపహరించుకు పోయాడని చెబుతారు. అడవుల నడుమ ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో గల పర్ణశాల పర్యాటకులకు ఎంతో ఉల్లాసాన్నిస్తుంది.

ఖమ్మం కోట

ఖమ్మం పట్టణానికి నడిబొడ్డున ఒక కొండపై గల ఈ కోటను క్రీస్తుశకం 950లో కాకతీయులు నిర్మించారు. వెయ్యేళ్ళ చరిత్ర గల ఈ కోటను 1512లో కుతుబ్‌షాహీలు స్వాధీనపర్చుకున్నారు. అనంతరం 17వ శతాబ్దంలో అసఫ్‌జాహీల వశమైంది. ఈ కోట మొత్తం గ్రానైట్ రాయితో నిర్మితమైంది.

కిన్నెరసాని వన్యమృగ సంరక్షణ కేంద్రం

కిన్నెరసాని రిజర్వాయర్ పరిసరాల్లోని 634 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో గోదావరి తీరాన దండకారణ్యంలో ఈ వన్యమృగ సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఈ ప్రదేశంలో పులులు, జింకలు సహా అనేకరకాల వన్యమృగాలు, పక్షులు, రకరకాల చెట్లు ఉన్నాయి. కిన్నెరసాని వన్యమృగకేంద్రం భద్రాచలానికి 35 కిలోమీటర్ల దూరంలో కొత్తగూడేనికి 24 కిలోమీటర్ల దూరంలో ఉంది.

నేలకొండపల్లి

ఖమ్మం పట్టణానికి 21 కిలోమీటర్ల దూరంలో గల నేలకొండపల్లి ఒకనాడు విఖ్యాత భౌద్ధకేంద్రంగా విలసిల్లింది. ఇక్కడ జరిపిన తవ్వకాల్లో భౌద్ధవిహారాలు, మహాస్థూపం, బుద్ధుని కంచు విగ్రహం, అనేకరకాల స్థూపాలు, క్రీస్తుశకం 3,4 శతాబ్దాలకు చెందిన పలు పరికరాలు, వస్తువులు దొరికాయి. నేలకొండపల్లికి మరోవిశేషం కూడా ఉంది. పాండవులు తమ అరణ్యవాసం పూర్తిచేసుకుని ఒక ఏడాదిపాటు అజ్ఞాతవాసాన్ని ఇక్కడే గడిపినట్లు చెబుతారు. ఇది మహభారతకాలంలో విరాటరాజు పాలించిన విరాట నగరం అని అంటారు.

గోదావరిలో విహారం

ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ ప్రతి ఆదివారం భద్రాచలం నుండి పేరంటపల్లి వరకు 160 కిలోమీటర్ల దూరం లాంచీలు నడుపుతోంది. గోదావరిలో లాంచీపై ప్రయాణం చేయడం ఒక మధురానుభూతి. పేరంటపల్లి ఆలయంలోకి మహిళలనే అనుమతిస్తారు. పాపికొండలు, దట్టమైన అడవుల నడుమ ప్రవహించే గోదావరి నదిలో లాంచీ ప్రయాణానికి అత్యంత ఆదరణ ఉంది. ఆగస్టు నుండి ఫిబ్రవరి వరకు ఈ అవకాశం ఉంటుంది. అనేక ప్రయివేటు లాంచీలు కూడా అందుబాటులో ఉంటాయి. ఇక్కడ సినిమా షూటింగ్‌లు కూడా తరచుగా జరుగుతుంటాయి. ●



భద్రాచలం



✻ హెచ్.రమేష్ బాబు

అది సంప్రదాయ ముస్లిం కుటుంబం. శుక్రవారం కావడంతో నమాజు పూర్తయిన తరువాత పిల్లలందరినీ కూర్చోబెట్టి మీకు తోచింది రాయమన్నాడు తండ్రి. అంతా తమకు తోచిందేదో రాసి చూపారు. అందులో పదకొండేళ్ళు నిండని పిల్లవాడు 'ఇత్నాతో జిందగీ మె కిసీ కీ ఖలాల్ పడే' అంటూ రాసిన కవిత అతన్నే కాదు ఇంట్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. అలా మరో మూడు ఉర్దూ కవితలు రాసి లయబద్ధంగా వినిపించాడు. కొడుకులోని ప్రతిభా వ్యుత్పత్తులకు సంతోష పడిన తండ్రి అభినందన పూర్వకంగా ఓ కెంపు ఉంగరాన్ని బహూకరించాడు. బంగారం అరిగిపోతే మళ్ళీ మళ్ళీ చేయించుకుని జీవితమంతా ధరించాడు. అలా ఆనాడు తొలి కవితకే బహుమానం అందుకుని జీవితాంతం ఉర్దూ ప్రాణంగా, అభ్యుదయం ఆశయంగా శరపరంపరగా కవిత్వం రాసిన వాడు 'కైఫీ అజ్మీ'.

షాయెరీ బాఘ్‌మే లాల్‌గులాబ్ కైఫీ అజ్మీ

స్వాతంత్ర్యానికి పూర్వం నుండి అభ్యుదయ సాహిత్యోద్యమంలో ముందుపీఠిన నిలిచిన కవి ఆయన. ఉర్దూ కవితకు, ఉర్దూ భాషకు ఆలంబనగా నిలిచిన వాడు. 1919 జనవరి 19న ఉత్తర ప్రదేశ్‌లోని ఆజంఘర్ జిల్లా మిజ్వాన్‌లో జమీందారీ కుటుంబంలో జన్మించారు. అసలు పేరు "అక్తర్ హుస్సేన్ కైఫీ అజ్మీ". పసితనంలోనే కవితా వ్యవసాయం మొదలెట్టాడు. మిజ్వాన్ నుండి లక్నో చేరుకున్న తరువాత 19 ఏళ్ళ ప్రాయంలో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అది మొదలు వామపక్ష భావాల పట్ల తనకున్న విశ్వాసాన్ని కడవరకూ సడల నివ్వలేదు. ఇదే విషయాన్ని ఆయనే ఓ సందర్భంలో "నేను గులాం హిందూస్తాన్‌లో జన్మించాను. ఆజాద్ హిందూస్తాన్‌లో జీవిస్తున్నాను. సోషలిస్టు హిందూస్తాన్‌లో కన్ను మూస్తాను" అని చెప్పుకున్నారు.

కైఫీ రాసిన కవితలను చూసిన అలీ సర్దార్ జాఫ్రీ అతన్ని బొంబాయి ఆహ్వానించారు. అలా బొంబాయి రావడంతో ఆయన జీవితం మలుపు తిరిగింది. కమ్యూనిస్టు పార్టీలో పూర్తిస్థాయి కార్యకర్తగా మారారు. పార్టీ కార్యాలయంలోనే ఉండేవారు. కాగా 1946 నాటికి కైఫీ పేరున్న కవిగా రూపొందారు. 1947లో హైదరాబాద్‌లో జరిగిన ఓ ముషాయిరాలో నిజాం నవాబును ధిక్కరిస్తూ కవిత్వం చెప్పారు. ప్రేక్షకుల్లో ఓ యువతి కైఫీ పట్ల ప్రభావితురాలైంది. అతన్ని ప్రేమించింది. పెళ్ళి చేసుకుంటానని ఇంట్లో భీష్మించుకుని కూర్చుంది. పెద్దవాళ్ళు వద్దని అతను తాడూ బొంగరం లేనివాడని, భార్యను కూడా పోషించలేని స్థితిలో వున్నాడన్నా వినలేదు. చివరకు తండ్రి బొంబాయి తీసుకెళ్ళి అతని యథాస్థితిని చూపాడు. అయినా వినలేదు. తప్పదని అక్కడే పెళ్ళి చేసి వచ్చేశాడు. అలా భార్యగా కైఫీ జీవితంలో ప్రవేశించిన ఆ యువతి పేరు 'షౌకత్' అప్పటికిపార్టీ కైఫీకి నెలకి రు.45లు వేతనం ఇచ్చేది.

కైఫీ అజ్మీ 'ఇండియన్ పీపుల్స్ థియేటర్ ఆర్ట్స్' ఇప్టా స్థాపకుల్లో ఒకరు. ఇప్టా నాటకాల్లో షౌకత్ నటించేది. స్థానిక ఉర్దూ పత్రికలో రోజూ ఒక వ్యంగ్య కవిత ప్రచురితమై నెలకు రు.150 ఆదాయం వచ్చేది. ఇంతలో పార్టీపై నిర్బంధం పెరగడంతో అజ్ఞాతంలో ఉండే సమయంలో సినిమా వారితో పరిచయం ఏర్పడింది. బుజ్‌దిల్ చిత్రానికి పాటరాయమన్నారు. కానీ అప్పటికే ఆ సినిమాకు అన్ని పాటలు రాయడానికి శైలేంద్ర అంగీకరించాడు. కైఫీ అజ్మీ పాట రాయడం ఆయనకిష్టం లేదు. రాయడానికి వీల్లేదన్నాడు. ఇదంతా కైఫీని బాధపెట్టింది. కానీ పాట రాయించుకుని తీసుకున్నారు. అలా 1948లో బుజ్‌దిల్‌లో రోతె రోతె గుజర్ గయా రాత్‌నే' తొలి పాట రాసారాయన. ఈ పాటకు ఆయనకు లభించిన పారితోషికం రు.500లు. సినిమాలకు రాయడం వల్ల ఆయన జీవిక సాఫీగా గడిచిపోనారంభించింది. కానీ డబ్బుకోసం ఆయన తనకున్న విలువలను వదులుకోలేదు.

కైఫీ అజ్మీ తొలి కవితా సకలనం 'మకాన్' నిరుపేదలు, శ్రామికులు ఆయన కవితా వస్తువులు. తెలంగాణా, రుత్‌షికిని, బంగ్లాదేశ్, ఫర్ గనా మాస్కో ఇబ్త్-ఎ, మరియమ్, రామ్ కా వనవాస్, కర్జ్, మేరే మాజీ మేరే కంధ్‌పర్, దావత్, దోపహార్, ఆఖరీరాత్, కిరణ్, మసీహా, సునాకరో మెరీజాన్, నజ్‌రానా, జిందగి, ఔరత్, తదితర కవితలు కైఫీ సామాజిక దృష్టికి ఉదాహరణలు. ఆయన కవితలన్నీ ఝంకార్, ఆఖిర్-ఎ-షబ్, ఆవారా సిజ్దే, (1974), సుర్మయ, జబ్‌కి సంకలనాలుగా వెలువడ్డాయి. ఇంకా ఖ్వామి జంగ్ పత్రికలో పని చేశారు. నయా అదబ్, మజ్దూర్ మొహల్లా పత్రికలకు సంపాదకత్వం నెరిపారు.

హిందీ సినీ గీత రచయితల్లో కైఫీది విభిన్న శైలి. బుజ్‌దిల్‌లోని పాట హిట్ అవడంతో ఆయన వద్దకు నిర్మాతలు రావడం మొదలైంది. ఒకవైపు పాటలు రాస్తూనే స్క్రిప్టు రాయడం మొదలెట్టారు. తలత్ మెహమూద్ నటించిన "లాల్‌రూఖ్' చిత్రానికి మొదటిసారి స్క్రిప్టు రాశారు. ఆ తరువాత 'గరమ్ హవా'కు స్క్రీన్‌ప్లే, డైలాగ్ రాసి జాతీయ అవార్డు అందుకున్నారు. 'మంథన్' కూడా ఆయన రచన చేసిన చిత్రమే. చేతన్ ఆనంద్ 'హీర్‌రాంఝా'కు రాయించి సక్సెస్ సాధించడంతో మళ్ళీ కైఫీ రచనాశకం మొదలైంది. కైఫీ వంటి సోషలిస్టు సినిమాల్లోకి వెళ్ళడం చాలా మందికి ఆశ్చర్యం గొలిపే విషయం. తాత్వికత, అభ్యుదయం, శృంగారం, ప్రణయం అన్నింటినీ తన కలంలోంచి జాలు వార్చడం కూడా అలాంటిదే.

కైఫీకి తాను రాసిన పాటల్లో కెల్లా గురుదత్ 'కాగజ్ కే ఫూల్' కోసం రాసిన 'వక్త్‌నే కియా క్యా హసీ సితం' పాట అభిమానమైన గీతం. చేతన్ ఆనంద్ 'హకీకత్'లో 'జరాసె ఆహత్ హోతీ హైతో దిల్ యహ్ సోచ్ తా హైకి' పాటను రాసినందుకు గర్వపడేవారు.

ఈ నేపథ్యంలో కైఫీ అజ్మీ ఏ రాత్ హై ప్యాసీ ప్యాసీ (ఛోటీ బహూ-1971), మిల్‌నా ఫూల్ (అనోఖీ రాత్-1968), నజావో సయ్యా చు డాకె బయ్యా (సాహిబ్ బీబీ ఔర్ గులాం-1962), ఏ దునియా ఏ మెహఫిల్ (హీర్ రాంఝా-1970), బహారోం మేరా జీవన్ సవార్ (ఆఖ్రీఖత్-1966), ఏ నయన్ డరే డరే (కోహ్రా-1964), తుమ్ ఇత్‌నా జో ముస్కురా రహే హో అర్థ్ (1983), బదల్ జాయే అగర్‌మాలీ (బహారోం ఫిర్ భీ ఆయేంగి), జిందగీ హై క్యా బోల్ (సత్యకామ్), మిలోన తుమ్‌తో (హీర్‌రాంఝా), తుమ్‌బిన్ జీవన్ కైసా జీవన్ (బావర్చి), హర్ తరఫ్ అబ్ యహీ అఫ్‌సానే హై (హిందుస్తాన్ హమారా) వంటి పాటలను 200 పైగా చిత్రాల్లో రాశారు.

బొంబాయిలో స్థిరపడిన కైఫీ 1977లో తను పుట్టిన ఊరు మిజ్వాన్ అభివృద్ధి కోసం వ్యక్తిగా ముందుకు వచ్చి పాఠశాలలో సౌకర్యాలను మెరుగు పరిచారు. రోడ్డు వేయించడం, చెట్లు నాటించడం, పోస్టాఫీసు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఇవన్నీ పక్షవాతానికి గురైన స్థితిలో చేశాడంటే మనకు ఆశ్చర్యం కలగవచ్చు. కూతురు షబానా గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆమె దృష్టిలో కైఫీ అజ్మీ ఓ పాటల తోట.

కైఫీ అజ్మీ సాహిత్య సేవలకు పద్మశ్రీ (1973), విశ్వభారతి విశ్వవిద్యాలయం లిట్, 1975లో సోవియట్ లాండ్ నెహ్రూ పురస్కారం, సాహిత్య అకాడమి పురస్కారం, ఇంకా ఆఫ్రో ఏషియన్ ఫెలోషిప్, యువభారతి పురస్కార్, ఏషియన్ రైటర్స్‌లోటస్ అవార్డు, సాహిత్య అకాడమి ఫెలోషిప్, 2000 సంవత్సరంలో ఢిల్లీ ప్రభుత్వం ఢిల్లీ ఉర్దూ అకాడమి వారి సహస్రాబ్ది అవార్డు, సినిమా కృషికి ఫిలింఫేర్, జాతీయ అవార్డులు వరించాయి. అయితే ఉర్దూ పట్ల ప్రభుత్వ ధోరణిని నిరసిస్తూ పద్మశ్రీని తిరిగి ఇచ్చివేశారు. బాబ్రీ మసీదు కూల్చివేతపై సయీద్ మీర్జా తీసిన 'నసీమ్'లో కైఫీ నటించారు కూడా. ఆయన గౌరవార్థం ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం సుల్తాన్‌పూర్ నుండి ఫూల్‌పూర్‌కి వెళ్ళే దారికి 'కైఫీ అజ్మీ హైవే' అని పేరు పెట్టింది. ఒక అభ్యుదయ సామాజిక కార్యకర్తగా, కవిగా, రచయితగా ఏడు దశాబ్దాల పాటు భారతీయ సాహిత్యాన్ని ప్రభావితం చేసిన కైఫీ అజ్మీ 2000 మే 10న ముంబైలో కన్ను మూశారు. ●

* డా॥ పి.దక్షిణామూర్తి

పక్షవాతం - జాగ్రత్తలు

శరీరంలోని ఒక అర్ధభాగం అంటే ఒక చెయ్యి, ఒక కాలు ముఖంలోని కింది భాగం (మూతి ఒక పక్కకు వంకరపోవడంతో సహా) చచ్చుపడడాన్ని 'పక్షవాతం' అంటారు. పక్షవాతం 'సెరిబ్రల్ త్రాంబోసిస్', 'హెమరేజ్' లేదా 'ఎంబోలిజం'ల వల్ల రావచ్చు. 'సెరిబ్రల్ హెమరేజ్' చాలా తీవ్రమైన వ్యాధి. మెదడులోని రక్తనాళం చిట్లి రక్తస్రావం జరగడం వల్ల 'హెమరేజ్' రోగి కొన్ని క్షణాలలోనే తీవ్రమైన అపస్మారక స్థితిలోకి పోయి, ఎగశ్వాస మొదలైన లక్షణాలతో సాధారణంగా కొద్ది రోజుల్లోనే మరణిస్తాడు. 'హెమరేజ్' రావడానికి కారణాలలో తీవ్రమైన రక్తపుపోటు ముఖ్యమైనది.

పక్షవాతానికి ముఖ్య కారణమైన 'సెరిబ్రల్ త్రాంబోసిస్' రావడానికి మధ్య వయస్కులలో, వృద్ధులలో అధిక రక్తపు పోటు, 'ఆర్టీరియో స్క్లిరోసిస్' కారణంకాగా, చిన్న వయస్సులో 'సిఫిలిస్' అనే సుఖ వ్యాధి, క్షయ మొదలగునవి కారణం కావచ్చు. మెదడులోని రక్తనాళంలో రక్తం గడ్డకట్టడం వల్ల రక్త ప్రసారానికి ఆటంకం కలిగి పక్షవాతానికి దారితీస్తుంది. అప్పటివరకు మామూలుగా వున్న వ్యక్తికి రాత్రిపూటనో, తెల్లవారు ఝామునో కొన్ని గంటలలోనే చేతికి, కాలికి, మూతికి నిదానంగా పక్షవాతం లక్షణాలు వస్తాయి.

కొంతమందికి పక్షవాతం పూర్తిగా రాకుండా ఒక చేతికి లేదా కాలికి మాత్రమే చచ్చురావడం, మాట మాత్రమే పోవడం, జ్ఞాపకశక్తి మందగించడం జరగవచ్చు. కొంతమందికి పూర్తిపక్షవాతం రాబోయే కొన్ని నెలల ముందునుంచి, పక్షవాతం చిహ్నాలు ఆకస్మికంగా వచ్చి, కొన్ని నిమిషాలు లేదా గంటలు మాత్రమే వుండి 24 గంటల లోపల పూర్తి స్వస్థత వస్తుంది. వీటిని 'ట్రాన్సియెంట్ ఇస్కెమిక్ ఎటాక్స్' అంటారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుని సంప్రదించి తగు చికిత్స పొందాలి. పక్షవాతం వచ్చిన మొదటి రెండు రోజుల్లో త్రాంబోసిస్ లేదా హెమరేజ్ అని నిర్ణయించడానికి సి.టి. స్కాన్ వంటి ఆధునిక పరీక్షలు ఉపయోగంగా ఉంటున్నాయి.

మగత తగ్గిన తరువాత ఔషధాలతో పాటు, వైద్యుని సలహాపై 'ఫిజియోథెరపీ' చేయించుకోవాలి. పక్షవాతపు కాళ్ళు చేతులను కదలించలేకపోవడం వల్ల కీళ్ళు కండరాలు బిగుసుకుపోతాయి. అలా జరగకుండా ఫిజియోథెరపిస్టుగాని, రోగి బంధువుగాని రోజువారీ కొన్ని గంటలసేపు అన్ని కీళ్ళను ముదుస్తూ, చాపుతూ వుండాలి. కండరాలలో కొంత బలం వచ్చాక రోగి తనంతట తానే కీళ్ళను వ్యాయామం చేస్తే కండరాలు త్వరగా బలం పుంజుకొంటాయి. తరువాత మనిషి లేక కర్ర సాయంతో రోగి నడవడానికి ప్రయత్నిస్తుండాలి. కాలిలో కంటే చేతిలో బలం రావడానికి సాధారణంగా ఎక్కువ కాలం పడుతుంది. ఇప్పటికీ గ్రామాలలో కొంతమంది పక్షవాతం వచ్చిన కాళ్ళకు లేక చేతులకు మూఢనమ్మకాలతో పావురాయి రక్తం రాసి జబ్బు నయం అవుతుందని ఆశపడుతుంటారు.

'ఎంబోలిజం'లో పక్షవాతం కొన్ని క్షణాలలో హఠాత్తుగా వస్తుంది. ఈ రకమైన పక్షవాతం 'మైట్రల్ స్టినోసిస్' అనేగుండె జబ్బులోను, పుట్టుకతోనే వచ్చే గుండె జబ్బులలోను, అరుదుగా గుండెపోటులోను రావచ్చు. ఆయా వ్యాధులకు చికిత్స చేస్తే పక్షవాత లక్షణాలను తొలగించవచ్చు.

పక్షవాతం రాకుండా వుండాలంటే, ప్రధాన కారణమైన 'సెరిబ్రల్ త్రాంబోసిస్'కు దోహదం చేసే అధిక రక్తపు పోటు, 'ఆర్టీరియో స్క్లిరోసిస్'లను అదుపులో వుంచుకోవడం అత్యవసరం. ఎటువంటి లక్షణాలు, బాధలు లేకపోయినా అధిక రక్తపుపోటు ప్రమాదకారి అని గ్రహించి, తరచుగా వైద్యునితో పరీక్ష చేయించుకొంటూ తగు ఔషధాల ద్వారా రక్తపు పోటును అదుపులో వుంచుకోవాలి. 'ఆర్టీరియో స్క్లిరోసిస్' అంటే రక్త నాళాల గోడలలో కొలెస్ట్రాల్ వంటి కొవ్వు పదార్థాలు పేరుకొని పోవడం వల్ల రక్తనాళాల గోడలు దళసరి అవడం, 'ఆర్టీరియోస్క్లిరోసిస్' రాకుండా వుండాలంటే మధుమేహం, రక్తపుపోటు వంటి వ్యాధులను అదుపులో వుంచుకోవడం, కొవ్వు పదార్థాలు, తీపి మున్నగు వాటిని ఆహారంలో తగ్గించడం, తగు వ్యాయామం చేస్తూ స్థూలకాయం రాకుండా చూసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

వైద్యునితో పరీక్ష చేయించుకుంటూ, ఆయన సలహాపై బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ వంటి పరీక్షలు చేయించుకుంటూ వుండాలి. ●

ADVOCATE

న్యాయసలహాలు

ప్రమోషన్ రావాలంటే ఎలా?

రాష్ట్ర ప్రభుత్వ జి.ఓ.ఎం.ఎన్.నం.422 (తే.24.7.1989) ప్రకారం ప్రకాశం జిల్లా పరిషత్ వారు అటెండర్లకు టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించారు. రెవెన్యూ శాఖలోని 13 మంది అటెండర్లకు జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. ట్రెజరీ కార్యాలయంలోని అటెండర్‌కు జూనియర్ అసిస్టెంటుగా పదోన్నతి కల్పించారు.

నాకు ప్రభుత్వ సర్వీసులో 7 సంవత్సరాల సీనియారిటీ ఉంది. బి.ఏ డిగ్రీ కలిగిన నేను డిపార్ట్‌మెంట్ పరీక్ష (ఎక్కౌంట్ టెస్ట్ ఫర్ ఎంప్లాయీస్ ఆఫ్ లోకల్‌బాడీస్) ఉత్తీర్ణుడనయ్యాను. సదరు జీఓ ఆధారంగా జూనియర్ అసిస్టెంట్ పోస్టుకి దరఖాస్తు చేశాను. కాని ఒంగోలులోని జిల్లాపరిషత్ వారు సదరు జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ నాకు ఇవ్వడంలేదు. నేను ఏ విధంగా ప్రొసీడ్ కావాలి. దయచేసి నాకు న్యాయసలహా ఇవ్వ ప్రార్థన.

దాసరి శ్రీనివాసరావు, అనంతవరం, ప్రకాశం జిల్లా

మీ ఉత్తరంలో పూర్తి వివరాలు లేవు. ఉద్యోగంలో మీ సీనియారిటీ, మీ సీనియర్లకు ఎవరికైనా ఆ జీవోను అనుసరించి పదోన్నతి కల్పించారా అనే విషయాలు తెలియచేయలేదు. మీ జిల్లాలో ఇతర శాఖల్లో అటెండర్లకు పదోన్నతి కల్పించారని చెబుతున్నారు. మీకు అర్హతలున్నా మీ శాఖలో ఆ జీవోను అమలుచేయడం లేదంటున్నారు. కాబట్టి ఇతర శాఖల్లో పదోన్నతి పొందినవారి వివరాలతో మీ శాఖలో జిల్లా ముఖ్యాధికారికి ఒక వినతిపత్రం సమర్పించండి. అప్పుడు కూడా మీకు సానుకూలంగా లేకపోతే ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌కు వెళ్ళండి. ప్రభుత్వం జారీచేసిన జీవోను మీ శాఖలో అమలుచేయడం లేదని, అమలుకు ఆదేశాలివ్వవలసిందిగా కోరండి. కేసు పరిశీలించి ట్రిబ్యునల్ తీర్పు ఇస్తుంది. జీవో అమలుకు ట్రిబ్యునల్ ఆదేశం ఇచ్చినా సీనియారిటీ ప్రకారమే మీకు పదోన్నతి లభిస్తుంది.

శ్రమదోపిడీ చేస్తున్నారు

మెకానికల్ డిప్లొమా సర్టిఫికెట్ కలిగిన నేను ఒక ప్రముఖ కనస్ట్రక్షన్ కంపెనీలో ఐదు నెలలుగా పనిచేస్తున్నాను. ఇంటర్వ్యూ సమయంలో రోజుకు 8 గంటలవని, ఆదివారం సెలవు, పబ్లిక్ హోలిడేస్ అన్నీ అమలవుతాయని చెప్పారు. 3 సంవత్సరాలకు అగ్రిమెంట్ రాయించుకుని, ఒరిజినల్ సర్టిఫికెట్లు అన్నీ తీసుకున్నారు. కానీ రోజుకు 13 నుండి 16 గంటలు పనిచేయించుకుంటున్నారు. ఆదివారం సెలవు ఇవ్వడంలేదు. కంటిన్యూగా పనిచేసి ఏదైనా ఒకరోజు రెస్ట్ తీసుకుంటే వారం రోజులపాటు జీతం కట్‌చేస్తున్నారు. ఎదురు తిరిగినవాళ్ళను వెళ్ళిపొమ్మంటున్నారు. అయితే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వడంలేదు. అందువల్ల ఏమీచేయలేని నిస్సహాయులమవుతున్నాము. కంపెనీ చేస్తున్న మోసం వల్ల ప్రతి ఉద్యోగి బాధపడుతున్నాడు. కంపెనీ ఇచ్చిన అపాయింట్‌మెంట్ ఆర్డర్‌లో 3 సంవత్సరాలకు అగ్రిమెంట్ రాసి ఉందిగాని నా వద్ద తీసుకున్న ఒరిజినల్ సర్టిఫికెట్ల గురించి రాయలేదు. నా సర్టిఫికెట్లు తిరిగి నాకు రావాలంటే ఎలా? మా కంపెనీ యజమాని కోటీశ్వరుడు. మూర్ఖంగా కంపెనీలో పనిచేసేవారి జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. అతనిమీద చర్య తీసుకోవడం ఎలా? మాకు ఉపయోగపడే, సిబ్బంది అందరికీ ప్రయోజనం కలిగేవిధంగా న్యాయసలహా ఇవ్వగలరని ఆశిస్తున్నాను.

\- రవి, విశాఖపట్టణం

కంపెనీ ఈ విధంగా సిబ్బందిని మోసం చేయడం దారుణం. మీరు కచ్చితంగా ఆ కంపెనీలో ఉద్యోగం వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లయితే వెంటనే మోసపోయిన సిబ్బంది అందరూ కలిసిగాని, విడివిడిగా గానీ మీకు దగ్గర్లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్‌కు, డిప్యూటీ లేబర్ కమిషనర్‌కు కంపెనీ చేస్తున్న మోసం వివరిస్తూ వినతిపత్రాలు ఇవ్వండి. ఆ తర్వాత మీ సర్టిఫికెట్ల విషయమై పోలీసులకు ఫిర్యాదు చేయండి. పోలీసులు కూడా ఎటువంటి చర్యా తీసుకోకపోతే మీరు తప్పక హైకోర్టును ఆశ్రయించాల్సిందే. హైకోర్టు కేసును పరిశీలించి పోలీసులకు తగు ఆదేశాలిస్తుంది. సిబ్బంది అందరూ యూనియన్‌గా ఏర్పడి కూడా లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా కంపెనీపై పోరాటం చేయవచ్చు. యూనియన్ ఏర్పాటు గురించి, కంపెనీ చేస్తున్న మోసం గురించి మీరు విశాఖలోని కేంద్రకార్మికసంఘం సిఐటియు నాయకులను సంప్రదించినా తగు సలహాలు ఇస్తారు.

\- ఎ.సత్యప్రసాద్,
హైకోర్టు న్యాయవాది

మీరు ఎదుర్కొనే న్యాయపరమైన సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయవాదులు సలహాలు ఇస్తారు. ఈ సమస్యలతో సతమతమయ్యే పాఠకులు తమ ప్రశ్నలను ప్రజాశక్తికి పంపిస్తే వీలువెంబడి న్యాయవాదుల సమాధానాలు ప్రచురిస్తాము.

చిరునామా :
న్యాయసలహాలు
ఆదివారం అనుబంధం,
ప్రజాశక్తి దినపత్రిక, స్ట్రీట్ నెం.1,
అశోక్‌నగర్, హైదరాబాద్ - 20

కావలసిన వస్తువులు:

క్యారెట్లు: 400 గ్రాములు

నెయ్యి/డాల్డా: 4 కప్పులు

పాలు: 3 కప్పులు

పంచదార: 5 కప్పులు

మైదా పిండి: 2 కప్పులు

జీడిపప్పు: 100 గ్రాములు

వెనిలా ఎసెన్స్



క్యారెట్ హల్వా

చేసే విధానం: క్యారెట్‌పై చెక్కు తీసి సన్నగా తురమాలి. ఈ తురుమును ఒక గిన్నెలో పోసి పాలు కలిపి స్టౌ మీద పెట్టాలి. ఇది బాగా ఉడికిన తరువాత దింపి గరిటెతో బాగా తిప్పి మెత్తగా చేసి మైదా పిండిని కూడా వేసి కలియబెట్టాలి. తరువాత చక్కెరను ఓ గిన్నెలో పోసి కొంచెం నీరు చల్లి లేత పాకం వచ్చిన తరువాత పై మిశ్రమాన్ని దానిలో పోసి బాగా కలియ బెట్టాలి. గట్టి పడేటప్పుడు నెయ్యిపోసి కలియబెడుతూ ఉండాలి. హల్వాలాగా అయిన తరువాత జీడిపప్పు ముక్కలు, ఎసెన్స్ వేసి దింపి నెయ్యి రాసిన పళ్ళెంలో పోసి సమానంగా చేయాలి. తరువాత ఉండలుగా కాని, బిళ్ళలుగా కాని తయారు చేసుకోవచ్చు.

చెక్క పకోడీలు

కావలసిన వస్తువులు:

శనగపిండి: 2 గ్లాసులు

బియ్యపు పిండి: 1 గ్లాసు

పచ్చిమిర్చి: 4

నూనె: అరకిలో

కరివేపాకు: 4 రెబ్బలు

అల్లం: ఒక అంగుళం ముక్క

సోడా: చిటికెడు

ఉప్పు: తగినంత

తయారుచేయు విధానం: శనగపిండి, బియ్యం పిండి శుభ్రంగా జల్లించి పెట్టుకోవాలి. అల్లం, మిర్చి ఉప్పు వేసి మెత్తగా నూరి రసం పిండుకోవాలి. చిన్న గిన్నెడు నూనెగాని, డాల్డాగాని మరగబెట్టి పిండిలో పోసి కలపాలి. అల్లం, మిర్చి రసాన్ని, సోడా ఉప్పు వేసి సరిపడా నీళ్ళుపోసి చపాతీ పిండిలాగా కలుపుకోవాలి. కరివేపాకు సన్నని ముక్కలుగా చేసి వెయ్యాలి. చెక్క పకోడీ చట్రం ఉంటుంది. దానిని శుభ్రంగా కడిగి ఆరిన తరువాత కొంచెం నూనె రాసి పెట్టుకోవాలి. బాణలిలో నూనెపోసి మరిగిన తరువాత నూనె బాణలిపై చట్రం పెట్టి పిండిని కొంచెం కొంచెం పెట్టుకొని చేత్తో కాస్త గట్టిగా నొక్కుతూ రాస్తుంటే చిన్న కాజాల లాగా నూనెలో పడుతుంది. దోరగా వేగిన తరవాత తీయాలి. ఇవి పదీ పదిహేను రోజుల వరకూ నిల్వ ఉంటాయి.

ఆధునిక వ్యవసాయ పద్ధతులను వివరించేది
రైతాంగ సమస్యలకు పరిష్కారం చూపించేది

మన
రైతువాణి
మాసపత్రిక

సంవత్సర చందా
రూ. 100/-
చందాదారులు కండి.
2004 మన రైతువాణి డైరీ, క్యాలెండర్ ఉచితంగా పొందండి.

వ్యవసాయరంగ సంక్షోభానికి, రైతు నష్టాలకు కారణాలను విశ్లేషించి పరిష్కారాన్ని చూపేది
మన **రైతువాణి**

సంవత్సర చందాదారులకు మాత్రమే ఈ అవకాశం.

చందా మొత్తాన్ని మీకు దగ్గరలోని రైతు సంఘం ప్రతినిధులకు గాని, రైతు సంఘం కార్యాలయాలలోగాని చెల్లించండి.
పోస్టుద్వారా పొందగోరువారు రూ. 136 లు పంపాలి.

మా చిరునామా

మన రైతువాణి, 1-1-9/10, జవహర్‌నగర్, ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్, హైదరాబాద్ - 500 020
ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రచురిస్తున్న రైతుల పత్రిక